మా కలం - సామాన్యుడి బలం

స్వర్ణసాగరం

జాతీయ తెలుగు దినపత్రిక



Dr. DAMA VIJAYKUMAR B.A., LLB
EDITOR
SWARNA SAGARAM TELUGU DAILY

AP State General Secretary
MALAMAHANADU

AP State Joint Secretary
National Consumer Right Commission

Founder & Chairman
Swarna Sagaram Foundation

9440352036
9666038944

vkdvijay09@gmail.com

మా కలం - సామాన్యుడి బలం


# స్వర్ణసాగరం

www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 06 | పేజీలు : 61 | ఎడిటర్ : డా.దామా విజయ్ కుమార్ | బుధవారం 26 ఫిబ్రవరి 2025 | వెల : 2-00


## ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సింది

# మేం కాదు.. ప్రజలు



- ప్రతి హామీని అమలు చేసి తీరుతాం
- పథకాల అమలుపై సీఎం కీలక ప్రకటన..
- తల్లికి వందనం పథకం మే నెలలో అమలు చేస్తాం
- ఇక దివ్యాంగులకు రూ. 3 వేల నుంచి రూ. 6 వేలు పింఛను పెంచాం
- ఎన్ని కష్టాలు ఉన్నా గవర్నమెంట్, రిటైర్డ్ ఎంప్లాయిస్ అందరికీ సమయానికి జీతాలు ఇస్తున్నాం,
- పేదలకు దీపం కార్యక్రమం ద్వారా 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తామని హామీ
- గత ప్రభుత్వంలో ఆర్థిక వ్యవస్థ నిర్వీర్యం
- ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తాం.

**స్వర్ణసాగరం అమరావతి**

వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని ఇప్పుడిప్పుడే బయటకు తెస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో సీఎం మాట్లాడారు. " వైకాపా హయాంలో జరిగిన సభ కౌరవ సభ. కౌరవసభను గౌరవసభ చేశాకే అసెంబ్లీలో అడుగుపెడతానని శపథం చేశా. గౌరవసభను అవమానించే పార్టీ ఇవాళ అసెంబ్లీలో లేకుండా పోయింది. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తాననడం ఎప్పుడూ చూడలేదు. సంప్రదాయాలను మరిచి ప్రతిపక్ష హోదా ఇవ్వాలనడం సమంజసమా? ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సింది మేం కాదు.. ప్రజలు. నిన్న వైకాపా నేతలు కేవలం 11 నిమిషాలే సభలో ఉన్నారు. "త్వరలో రైతు భరోసా అమలు చేస్తాం. రైతు భరోసా కింద కేంద్రం, రాష్ట్రం కలిసి రూ.20వేలు ఇస్తాం. మత్స్యకారులకు ఇచ్చిన హామీ మేరకురూ.20వేలు అందిస్తాం. ఇచ్చిన హామీ మేరకు - మిగతా3లో



## ఎన్ని ఇబ్బందులు వచ్చినా

# కలిసే ఉంటాం

- "ఎన్డీయే సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్నారు
- వైకాపా నేతల తీరుపట్ల.. గవర్నర్‌కు మేం క్షమాపణలు చెబుతున్నాం
- మా తప్పు లేకున్నా గవర్నర్‌కు క్షమాపణలు చెబుతున్నాం.
- అసెంబ్లీలో వైకాపా విధ్వంసం చూస్తే.. వివేకా హత్య గుర్తొచ్చింది: పవన్
- "వైకాపా నేతలు గొడవలు, బూతులకు పర్యాయ పదంగా మారిపోయారు
- ఇలాంటి నేతలను ఇన్ని సంవత్సరాలుగా చంద్రబాబు ఎలా తట్టుకుని నిలబడగలిగారా? అని.. నిన్నటి ఘటన తర్వాత నాకనిపించింది.
- అలాంటి వారిని ఎదుర్కోవాలంటే ఎంతో ధైర్యం, తెగువ ఉండాలి

**స్వర్ణసాగరం అమరావతి:**

అసెంబ్లీలో వైకాపా నేతల విధ్వంసం చూస్తే.. వివేకా హత్య గుర్తొచ్చిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. గవర్నర్ ప్రసంగిస్తుంటే వైకాపా నేతలు అలా ప్రవర్తించవచ్చా అని ప్రశ్నించారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో భాగంగా పవన్ మాట్లాడారు. "వైకాపా నేతలు గొడవలు, బూతులకు పర్యాయ పదంగా మారిపోయారు. ఇలాంటి నేతలను ఇన్ని సంవత్సరాలుగా చంద్రబాబు ఎలా తట్టుకుని నిలబడగలిగారా? అని.. నిన్నటి ఘటన తర్వాత నాకనిపించింది. - మిగతా3లో

## వాస్తవాలకు విరుద్ధంగా

# గవర్నర్ ప్రసంగం

- మంత్రి నారా లోకేష్‌పై బొత్స ఆగ్రహం
- అమ్మ ఒడి, రైతు భరోసా ఎగ్గొట్టడం సుపరిపాలన అవుతుందా.?"
- గవర్నర్ ప్రసంగంలో దశ లేదు, దిశలేదు .. మీడియాతో బొత్స
- ప్రజా వ్యతిరేక, ప్రజలకు మేలు చేయలేని స్థితిలో ప్రభుత్వం ఉంది.

**స్వర్ణసాగరం అమరావతి:**

గవర్నర్ ప్రసంగంపై చర్చలో వైఎస్సార్‌సీపీ, టీడీపీ సభ్యుల మధ్య వాదోపవాదనలు జరిగాయి. ఎమ్మెల్సీ వరుద కళ్యాణి ప్రసంగాన్ని అడ్డుకునేందుకు మంత్రులు ప్రయత్నించారు. ఆమె ప్రసంగాన్ని మంత్రి నారా లోకేష్ అడ్డుకున్నారు.నాలుగు లక్షల ఉద్యోగాలు చెప్పలేదంటూ మంత్రి నారా లోకేష్ వాదించారు. - మిగతా3లో





### గత ఆరేళ్ల బీజేపీ పాలనలో అసోం రాష్ట్ర ఆర్థికాభివృద్ధి రెట్టింపు అయింది

- తూర్పు, ఈశాన్య ప్రాంతాలు దేశం భవిష్యతులో కొత్త ప్రయాణానికి శ్రీకారం
- ఇక 2018లో అడ్వాంటేజ్ అసోం సదస్సు నిర్వహించారు
- దేశ పురోగతికి అసోం రాష్ట్ర సహకారం క్రమక్రమంగా పెరుగుతోంది
- అసోం బిజినెస్ సమ్మిట్‌లో ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు



### 2 రోజుల్లోనే రూ. 30 కోట్ల పెట్టుబడులు

- కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రశంసలు
- ఒకప్పుడు మధ్యప్రదేశ్‌ను అనారోగ్య రాష్ట్రాలలో ఒకటిగా లెక్కించారు.
- ఇప్పుడు విద్యుత్, రోడ్లు, నీటి పరంగా ఎంపీ ఎంతో అభివృద్ధి చెందింది
- గత 20 ఏళ్లలో 5 లక్షల కిలోమీటర్ల రోడ్లు నిర్మించబడ్డాయి
- రాష్ట్రం 25 శాతం పత్తిని కూడా ఉత్పత్తి చేస్తుంది



### నయవంచన ఎక్కువ కాలం సాగదు

- పళనిస్వామిపై పన్నీర్ సెల్వం ఫైర్
- రాష్ట్ర ప్రజలంతా మళ్ళీ జయ పాలన రావాలని కోరుకుంటున్నారు
- ఆమె బ్రతికున్నంతకాలం పార్టీని ఉన్నతస్థితికి చేర్చారు
- ఆ తర్వాత పార్టీలో ద్వంద్వ నాయకత్వం ఉన్నప్పుడు బలం బాగా పుంజుకుంది

### ఇంటర్నెట్ షట్‌డౌన్‌లో

# ఇండియా ఫస్ట్!

యాక్సెస్ నౌ నివేదికలో వెల్లడి

సైనిక దేశాల్లో మయన్మార్ టాప్




# ఇంటర్నెట్ షట్‌డౌన్‌లో ఇండియా ఫస్ట్!




ఇంటర్నెట్ షట్‌డౌన్‌లో ఇండియా వరుసగా ఆరో ఏడాది టాప్‌లో నిలిచింది. ఎక్కువసార్లు ఇంటర్నెట్ సేవలు నిలిపివేసిన ప్రజాస్వామ్య దేశాల్లో మనమే ముందున్నాం. డిజిటల్ హక్కుల సంస్థ యాక్సెస్ నౌ తాజా నివేదిక ప్రకారం.. గతేడాది అంటే 2024లో వేర్వేరు కారణాలతో మనదేశంలో 84 సార్లు ఇంటర్నెట్ ఆపేశారు. అయితే 2023తో పోల్చుకుంటే భారత్‌లో ఇంటర్నెట్ షట్‌డౌన్లు బాగా తగ్గాయి. 2023లో 116 సార్లు ఇంటర్నెట్ ఆపేశారు. ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్యయుత ప్రభుత్వాలు ఉన్న 54 దేశాల్లో గతేడాది 296 పర్యాయాలు ఇంటర్నెట్ సేవలపై షట్‌డౌన్ విధించడం జరిగింది. 2023లో 39 దేశాల్లో 283 సార్లు ఇంటర్నెట్ నిలివేసిన ఘటనలు నమోదయ్యాయి.

భారత్ కంటే మయన్మార్‌లో ఎక్కువ సార్లు ఇంటర్నెట్ సేవలు నిలిపేశారు. 2024లో అక్కడ 85 పర్యాయాలు ఇంటర్నెట్ బంద్ చేశారు. మయన్మార్‌లో సైనిక ప్రభుత్వం ఉందన్న విషయం మనందరికీ గుర్తుండే ఉంటుంది. అందుకే అక్కడ పరిస్థితులు అత్యంత దారుణంగా ఉన్నాయని ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఇక మన దాయాది దేశం పాకిస్థాన్‌లో 21 సార్లు ఇంటర్నెట్ నిలిపివేసింది. ఆ దేశ చరిత్రలో ఇన్నిసార్లు ఇంటర్నెట్ షట్‌డౌన్ చేయడం ఇదే ప్రథమం. ఉక్రెయిన్‌పై యుద్ధం చేస్తున్న రష్యా 19 పర్యాయాలు ఇంటర్నెట్ రాకుండా చేసింది. ఇందులో ఏడు సార్లు ఉక్రెయిన్‌లోనే ఇంటర్నెట్ ఆపేసింది. యుద్ధం, హింసాత్మక ఘటనల కారణంగా 2024లో ప్రపంచవ్యాప్తంగా 11 దేశాల్లో 103 సందర్భాల్లో ఇంటర్నెట్ బంద్ చేశారు.

**మణిపూర్‌లో అత్యధికం**

మనదేశంలో గతేడాది కేంద్రపాలిత ప్రాంతాలతో సహా 16 రాష్ట్రాల్లో కనీసం ఒకసారైనా ఇంటర్నెట్‌ను నిలిపివేయడం జరిగింది. కల్లోలిత మణిపూర్‌లో అత్యధికంగా 21 పర్యాయలు ఇంటర్నెట్ సేవలను ఆపేశారు. హరియాణా(12), జమ్మూకశ్మీర్(12) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఆందోళన కార్యక్రమాలతో 41 సార్లు, మతఘర్షణలతో 23 సార్లు, ప్రభుత్వ ఉద్యోగాల పోటీ పరీక్షల సమయంలో ఐదు పర్యాయాలు ఇంటర్నెట్ నిలిపివేశారు. తరచుగా ఇంటర్నెట్ సేవలకు అంతరాయం కలిగించడం పట్ల విమర్శలు వ్యక్తమవుతున్నాయి. డిజిటల్ గవర్నెన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో గ్లోబల్ లీడర్‌షిప్ కోసం ఇండియా చేస్తున్న ప్రయత్నాలకు ఇలాంటి చర్యలు విఘాతం కలిగిస్తాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. భారత దేశం ఇటీవల ప్రవేశపెట్టిన టెలికమ్యూనికేషన్స్ చట్టం 2023,టెలికాం సస్పెన్షన్ రూల్స్ 2024 గురించి కూడా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇంటర్నెట్ సేవలను నిలిపివేయానికి గల కారణాలను సమీక్షించడానికి చట్టంలో స్వతంత్ర పర్యవేక్షణ యంత్రాంగాలు లేవని విమర్శకులు వాదించారు. కూడా ఆయన నివేదిక ఆందోళనలను లేవనెత్తింది, ఇది 1885 టెలిగ్రాఫ్ చట్టం నుండి వలసరాజ్యాల కాలం నాటి నిబంధనలను నిలుపుకుంది. షట్‌డౌన్ ఆర్డర్‌లను సమీక్షించడానికి చట్టంలో స్వతంత్ర పర్యవేక్షణ యంత్రాంగాలు లేవన్న విమర్శలు బలంగా వినిపించాయి.

# గత ఆరేళ్ల బీజేపీ పాలనలో అసోం రాష్ట్ర ఆర్థికాభివృద్ధి రెట్టింపు అయింది




**గౌహతి :** అసోం ముఖ్యమంత్రి హేమంత్ బిశ్వ శర్మ పాలనలో అసోం రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగమిస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. గత ఆరేళ్ల బీజేపీ పాలనలో అసోం రాష్ట్ర ఆర్థికాభివృద్ధి రెట్టింపు అయిందన్నారు. ఆ విధంగా దేశ పురోగతికి అసోం రాష్ట్ర సహకారం క్రమక్రమంగా పెరుగుతోందని తెలిపారు. మంగళవారం రాజధాని గౌహతిలో అడ్వాంటేజ్ అసోం 2.0 బిజినెస్ సమ్మిట్‌ను ప్రధాని మోదీ ప్రారంభించారు.

ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. తూర్పు, ఈశాన్య ప్రాంతాలు దేశం భవిష్యతులో కొత్త ప్రయాణానికి శ్రీకారం చుట్టాయన్నారు. అందులోభాగంగా అసోం పురోగతి.. ఈ వేదిక ద్వారా ప్రపంచానికి తెలుస్తోందన్నారు. ఇక 2018లో అడ్వాంటేజ్ అసోం సదస్సు నిర్వహించారని ఈ సందర్భంగా ప్రధాని మోదీ గుర్తు చేశారు. ఆ సమయంలో ఈ రాష్ట్ర ఆర్థికాభివృద్ధి విలువ రూ. 2.75 లక్షల కోట్లు ఉండగా.. నేడు అది రూ. 6 లక్షల కోట్లకు చేరుకొందని ప్రధాని నరేంద్ర మోదీ గణాంకాలతో సహా సోదాహరణగా వివరించారు.

అలాగే బీజేపీ పాలనలో జరిగిన అభివృద్ధిని సైతం ఆయన విపులీకరించారు. 2014కు ముందు అసోంలోని బ్రహ్మపుత్ర నదిపై మూడు బ్రిడ్జిలు మాత్రమే ఉండేవని. కానీ గత పదేళ్లలో ఈ నదిపై నాలుగు కొత్త బ్రిడ్జిలు నిర్మించామని తెలిపారు. ఇక గత యూపీఏ హయాంలో అంటే.. 2009 నుంచి 2014ల మధ్య అసోంకు రూ. 2,100 కోట్ల మేర రైల్వే బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తే.. ఎన్డీయే ప్రభుత్వ పాలనలో ఆ కేటాయింపులు కాస్తా రూ.10 వేల కోట్లుకు చేరుకుందని ప్రధాని మోదీ చెప్పారు. ఇక ఈశాన్య రాష్ట్రాల్లో ఒకటైన అసోంలో వివిధ మార్గాల్లో విమాన సర్వీసులు సైతం భారీగా పెరిగాయన్నారు. గతంలో యూపీఏ హయాంలో కేవలం 7 మార్గాల్లోనే విమానాలు నడిచేవని.. కానీ ప్రస్తుతం 30 మార్గాల్లో విమాన సర్వీసులు నడుస్తున్నాయని ప్రధాని మోదీ సోదాహరణగా వివరించారు. భారత్‌లో దాదాపు 50 శాతానికి పైగా సహజ వాయువు అసోం నుంచే లభిస్తోందని గుర్తు చేశారు. దీంతో ఈ రాష్ట్రంలోని రిఫైనరీల కెపాసిటీని గణనీయంగా పెంచామన్నారు.

అలాగే రాష్ట్రంలో ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్స్, గ్రీన్ ఎనర్జీ తదితర రంగాలు దూసుకు పోతున్నాయని తెలిపారు. పశ్చిమ భారతావనిలో అసోం అతిపెద్ద తయారీ హబ్‌గా మారేందుకు మరెంతో కాలం పట్టదని ఈ సందర్భంగా ప్రధాని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. అందుకోసం అసోంకు కేంద్రం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని ప్రధాని మోదీ స్పష్టమైన హామీ ఇచ్చారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో అసోం ఆర్థికంగా పురోగమించిందని తెలిపారు. అందుకు తేయాకు, సహజ వాయువులు, హైడ్రోకార్బన్ పుష్కలంగా ఉండేవని.. ఆ యా రంగాల నుంచి వచ్చే ఆదాయం కారణంగా.. జాతీయ ఆర్థికాభివృద్ధిలో అది 4 శాతంగా ఉండేదన్నారు. ఈ సమ్మిట్‌కు టాటా సన్స్ చైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్, రిలయన్స్ సంస్థ సీఎండీ ముఖేష్ అంబానీ, అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదాని, వేదాంత సంస్థ గ్రూప్ చైర్మన్ అనిల్ అగర్వాల్‌తోపాటు జేఎస్‌డబ్ల్యూ గ్రూప్స్ సీఎండీ సజ్జన్ జిందాల్ తదితరులు హాజరయ్యారు. అలాగే పలువురు కేంద్ర మంత్రులు, వివిధ దేశాల రాయబారులతోపాటు దాదాపు 60 దేశాలకు చెందిన ప్రతినిధులు సైతం ఈ సమ్మిట్‌కు హాజరయ్యారు.

# ఏడాది ముందే నుంచి ఎన్నికల హడావిడి



**చెన్నై :** తమిళనాట ఎన్నికలకు ఏడాది సమయం ఉంది.. అయితే అక్కడ పాలిటిక్స్ ఇంట్రెస్టింగ్ గా మారాయి.. ముగ్గురు బడా సినీ హీరోల వైఖరి ఇందుకు ప్రధాన కారణం.. సూపర్ స్టార్ రజనీకాంత్, విభిన్న కథానాయకుడు కమల్ హసన్, మాస్ హీరో విజయ్? ఈ ముగ్గురు ఒక్కో దారిలో ఉండడం ఇప్పుడు అక్కడ పాలిటిక్స్ ఇంట్రెస్టింగ్ గా మారడానికి కారణం అయ్యాయన్న టాక్ వినిపిస్తోంది. తమిళనాట రాజకీయాలను సినీ పరిశ్రమను వేరు చేసి చూడలేం. దశాబ్దాలుగా అక్కడ రుజువైన అనుభవాలెన్నో? డీఎంకే ని దశాబ్దాలుగా బలమైన పార్టీగా నడిపిన శక్తిగా చెప్పబడే దివంగత కరుణానిధి మొదలు.. అంతటి కరుణానిధి తో విభేదించి సొంత పార్టీని స్థాపించి సక్సెస్ కొట్టిన అప్పటి సంచలన హీరో ఎం.జి.రామచంద్రన్.. కీలక బాధ్యతలు చేపట్టిన జయలలిత ఎంజీఆర్ మరణానంతరం పార్టీని లీడ్ చేసి దశాబ్దన్నరకి పైగా పార్టీని సక్సెస్ చేయగలిగారు.. ఆ తర్వాత నటుడు విజయ్ కాంత్ కూడా పార్టీని స్థాపించి కొంతమేర తన ప్రభావం చూపగలిగారు.. అయితే దశాబ్దాలుగా సూపర్ స్టార్ రజినీకాంత్ కూడా నేరుగా రాజకీయాల్లోకి వస్తారని బలమైన చర్చ జరిగిన ఆయన మాత్రం రాజకీయాల్లోకి రాలేదు. 90వ దశకంలో డీఎంకేకి రజనీకాంత్ మద్దతు ఇచ్చిన సమయంలో ఆ పార్టీ అధికారంలోకి వచ్చింది.. 2011లో రజనీకాంత్ ఏడీఎంకేకి ఓటు వేస్తూ ఉన్న దృశ్యాలు నిమిషాల్లో వైరల్ గా మారాయి.. ఆ ఎన్నికల్లో తన మద్దతు జయలలిత నేతృత్వంలోని ఏడీఎంకేకు ఇచ్చారన్న సంకేతాలు వెళ్లాయి.. అయితే రాజకీయంగా జయలలితతో నేరుగా రజనీకాంత్ కు ఎప్పుడూ విభేదాలు మాత్రమే చూసిన సందర్భాలు అనేకం ఉన్నాయి.. ఇద్దరి మధ్య చెప్పలేనంత వైరం అనేది ఎప్పుడు ఉండనే ఉండేది.. అవి తమిళనాడు మొత్తం తెలిసిన విషయమే.. 2017లో రజనీకాంత్ పొలిటికల్ ఎంట్రీ దాదాపు ఖాయమని వార్తలు వచ్చాయి అభిమానులతో వరుస సమావేశాలు కూడా జరిగాయి.. కానీ ఉన్నటువంటి రాజకీయాల్లోకి రావడం లేదని ఆయన ప్రకటించిన పరిస్థితిని కూడా చూశాం..రజనీకాంత్ రాజకీయాల్లోకి రావడం లేదన్న ప్రకటన తర్వాత విజయ్ రాజకీయాల్లోకి వస్తారని చర్చ జరిగింది.. ఆ తర్వాత ఆయన రాజకీయాల్లోకి రావడమూ జరిగింది. నటుడు విజయ్ ఏర్పాటు చేసిన టీవీకె సొంతంగా కూటమిని ఏర్పాటు చేస్తుందా లేదా ఉన్న బలమైన పార్టీలతో కలిసి ఎన్నికల్లో పోటీ చేస్తుందా అన్నది ప్రస్తుతానికి క్లారిటీ లేదు.. కానీ మొత్తానికైతే మాత్రం రాజకీయాల్లో తానేంటో చూపించాలన్న కసితో మాత్రం విజయ్ రాజకీయం చేస్తున్నట్టు తాజా పరిస్థితులు చెబుతున్నాయి. ఇక విజయ్ కంటే ముందే పార్టీని స్థాపించిన నటుడు కమలహాసన్ 2021లో పోటీ చేసి సత్తా చాటలేదు.. అయినా ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో డీఎంకె కూటమికి కమలహాసన్ మద్దతు ఇచ్చారు.. డీఎంకే ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేసింది. కమల్ హాసన్ కు డీఎంకే రాజ్యసభ అవకాశం ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది.. త్వరలో ఖాళీ అవుతున్న రాజ్యసభ స్థానాల్లో తొలి స్థానం కమల్ కు ఇచ్చేందుకు ఇప్పటికే నిర్ణయం తీసుకుంది.. దీంతో డీఎంకేకి కమలహాసన్ దగ్గరగా ఉండడం అనేది క్లారిటీగా ఉన్న అంశం. ఇక నటుడు రజనీకాంత్ ఒకప్పుడు డిఎంకెకి మద్దతు ఇవ్వడం ఆ తర్వాత తాను వేసిన ఓటు ద్వారా ఏటీఎం కేకే మద్దతుగా ఉన్నానన్న సంకేతాలు ఇవ్వడం ఒకసారి తీవ్రంగా చర్చ జరిగింది. రెండింటికి మించి ప్రధాని నరేంద్ర మోడీతో రజనీకాంత్ కు మంచి సాన్నిహిత్యం ఉంది. ప్రస్తుతం తమిళనాడులో జయలలిత మరణం తర్వాత మూడు ముక్కలుగా చీలిపోయిన ఏడిఎంకేని ఒక తాటిపైకి తెచ్చి కూటమిగా ఏర్పాటు చేసి ఎలాగైనా తమిళనాడులో అధికారం దక్కించుకోవాలనేది బిజెపి వ్యూహంగా ఉంది. ఈ క్రమంలోనే తాజాగా రజనీకాంత్ జయలలిత నివాసానికి వెళ్లడం చర్చనీయాంశంగా మారింది. జయంతి సందర్భంగా వెళ్లారని చెబుతున్నా.. జయలలిత భౌతికంగా ఉన్నప్పుడు ఎప్పుడూ ఇంటికి వెళ్ళని రజనీకాంత్ ఇప్పుడు వెళ్లడం.. జయలలిత మేనకోడలితో మాట్లాడి జయలలితకు నివాళులర్పించడం అనేది ప్రస్తుతం రాజకీయంగా తీవ్రంగా చర్చ జరుగుతోంది. బిజెపి వేసుకున్న ప్లాన్ లో భాగంగా ఏడిఎంకేలో వివాదాలను దూరం చేసి అందర్నీ కలిపి బిజెపికి కలిసొచ్చేలా రజనీకాంత్ వ్యవహరిస్తున్నారా..? అన్న చర్చ కూడా జరుగుతోంది. డీఎంకేకి సినీ పరిశ్రమ నుంచి కమలహాసన్.. ఇక నటుడు విజయ్ సొంతంగా పార్టీ ఏర్పాటు చేసుకోగా.. రజినీకాంత్ ను ఏడీఎంకే అనుకూలంగా మార్చుకుంటుందన్న డిస్కషన్ కూడా జరుగుతుంది.. తమిళనాడులో ముగ్గురు బడా సినీ హీరోలు తలోదిక్కుగా ఉంటున్న తాజా పరిణామాలు ఇటు తమిళనాడులో.. అటు జాతీయ రాజకీయాల్లో మోస్ట్ ఇంట్రెస్టింగ్ గా మారాయి.

## అరగంటలో 350 కిలోమీటర్ల జర్నీ!




**న్యూఢిల్లీ:** ఢిల్లీ నుంచి జైపూర్(రాజస్థాన్) మధ్య దూరం 300 కిలోమీటర్లు ఉంటుంది. అంతటి దూరాన్ని నిమిషాల్లో చేరుకోగలిగితే ఎలా ఉంటుంది?.. ఇలాంటి హైస్పీడ్ ప్రయాణం కోసం కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ తొలి అడుగు వేసింది. ఐఐటీ మద్రాస్ ఆలోచనతో భారత తొలి హైపర్‌లూప్ టెస్ట్ ట్రాక్ సిద్ధమైంది. హైపర్‌లూప్ అనేది అత్యంత అధునాతనమైన రవాణా వ్యవస్థ. గంటకు వెయ్యి కిలోమీటర్ల ప్రయాణం ఈ రవాణా వ్యవస్థ లక్ష్యం. సుదుర గమ్యాలను నిమిషాల వ్యవధిలో చేరుకునేలా చేయడమే దీని ఉద్దేశం. అందుకే దీన్ని రవాణా వ్యవస్థలో హైపర్‌లూప్‌ను గేమ్ ఛేంజర్‌గా భావిస్తున్నారు. వందేభారత్ తర్వాత బుల్లెట్ రైల్ మీద దృష్టిసారించిన భారతీయ రైల్వే ఇప్పుడు మరో ఘనత వైపు అడుగులేస్తోంది. భారత తొలి హైపర్‌లూప్ టెస్ట్ ట్రాక్ వివరాలను కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు తెలియజేశారు. ఐఐటీ మద్రాస్ సహకారంతో 422 మీటర్ల దూరం ఉన్న ట్రాక్‌ను రూపొందించారు. ఈ హైపర్‌లూప్ ప్రాజెక్టు వాస్తవరూపం దాలిస్తే అరగంటలోపే ఢిల్లీ నుంచి జైపూర్‌కు చేరుకోవచ్చన్నమాట. రోడ్డు, రైలు, నీరు, వాయు రవాణా మార్గాల తర్వాత ఫిఫ్త్ ట్రాన్స్‌పోర్టేషన్‌గా హైపర్‌లూర్‌ను చెబుతుంటారు. వాక్యూమ్ ట్యూబ్స్‌లో పాడ్స్ ద్వారా ప్రయాణమే హైపర్‌లూప్. గొట్టాల్లాంటి ఆ నిర్మాణాల్లో గాలి నిరోధకత.. పాడ్‌లను అధిక వేగంతో ప్రయాణించేలా చేస్తుంది. 2013లో ఇలాన్ మస్క్ ప్రచారంతో దీని గురించి ఎక్కువ చర్చ నడిచింది. అమెరికా, చైనా ఇలా చాలా దేశాలు ఈ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చే ప్రయత్నాల్లో ఉన్నాయి. ప్రధాన నగరాలను అనుసంధానించడం కోసమైనా హైపర్‌లూప్ టెక్నాలజీ వినియోగంలోకి తేవాలని యూఏఈ సైతం భావిస్తోంది.

## నయవంచన ఎక్కువ కాలం సాగదు..



మాజీ ముఖ్యమంత్రి జయలలిత మరణం తర్వాత గతంలో ఎన్నడూ లేని విధంగా అన్నాడీఎంకే వరుస ఓటములు చవిచూడటానికి ఆ పార్టీలో కొనసాగుతున్న ఏక నాయకత్వమే కారణమని తమిళనాడు మరో మాజీ సీఎం ఓ పన్నీర్‌సెల్వం అన్నారు. జయ లలిత జయంతి సందర్భంగా మెరీనాబీచ్ కామరాజర్ రోడ్డులో ఉన్న ఆమె విగ్రహానికి పన్నీర్ సెల్వం నివాళులు అర్పించారు. తన అనుచరులతో కలిసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పన్నీర్ సెల్వం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలంతా మళ్ళీ జయ పాలన రావాలని కోరుకుంటున్నారని, ఆమె బ్రతికున్నంతకాలం పార్టీని ఉన్నతస్థితికి చేర్చారని అన్నారు. ఆ తర్వాత పార్టీలో ద్వంద్వ నాయకత్వం ఉన్నప్పుడు బలం బాగా పుంజుకుందని చెప్పారు. ఇప్పుడు ఏక నాయకత్వం వచ్చినప్పటి నుంచి పార్టీ ప్రతిష్ట క్రమంగా తగ్గుతూ వస్తోందని అన్నారు. అన్నాడీఎంకే పార్టీలోని సీనియర్ నేతలంతా పార్టీ నాశనమైనా పరవాలేదుగానీ ఏక నాయకత్వమే కావాలని కోరుకుంటున్నారని, ఇది మంచిది కాదని పన్నీర్ సెల్వం చెప్పారు. పార్టీలో నిరంకుశధోరణి పెరుగుతోందని ఆరోపించారు. పార్టీ నుంచి విడిపోయినవారిందరినీ కలుపుకుని అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తే అన్నాడీఎంకే గెలిచి అధికారంలోకి వస్తుందని అన్నారు. అయితే ఆ దిశగా పార్టీ నాయకులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గర్హనీయమని ఓపీఎస్ వ్యాఖ్యానించారు. ఓపీఎస్ వ్యాఖ్యలను పళనిస్వామి తిప్పికొట్టారు. 'తోడేలు, గొర్రె పిల్ల కలిసి సాగుచేస్తే మంచి పంట దిగుబడి వస్తుందా..? నమ్మకస్తుడు, రాజద్రోహి ఒకేచోట ఉండగలరా..? మీరు చెప్పింది జరగడం అసాధ్యం' అని పన్నీర్ సెల్వం పేరును ప్రస్తావించకుండా పళని స్వామి వ్యాఖ్యానించారు. అందుకు పన్నీర్ సెల్వం కూడా పళనిస్వామి పేరును ప్రస్తావించకుండానే.. జయలలితకు అత్యంత నమ్మకస్తుడిని తానేనని, అసలు అన్నాడీఎంకే తనదే అవుతుందని, నీ నయవంచన ఎక్కువకాలం సాగదని కౌంటర్ ఇచ్చారు.

## 2 రోజుల్లోనే రూ. 30,77,000 కోట్ల పెట్టుబడులు



భారతదేశాన్ని తయారీ కేంద్రంగా మారుస్తామని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో 2 రోజుల పాటు జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ చివరి రోజైన నేడు అమిత్ షా హాజరైన క్రమంలో పేర్కొన్నారు. ఒకప్పుడు మధ్యప్రదేశ్‌ను అనారోగ్య రాష్ట్రాలలో ఒకటిగా లెక్కించారన్న ఆయన, ఇప్పుడు విద్యుత్, రోడ్లు, నీటి పరంగా ఎంపీ ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. దీంతోపాటు రాష్ట్రంలో గనులు, ఖనిజాలు కూడా సమృద్ధిగా ఉన్నాయన్నారు. గత 20 ఏళ్లలో 5 లక్షల కిలోమీటర్ల రోడ్లు నిర్మించబడ్డాయని, రాష్ట్రం 25 శాతం పత్తిని కూడా ఉత్పత్తి చేస్తుందన్నారు. దీంతో మధ్యప్రదేశ్ దేశానికి పత్తి రాజధానిగా మారిందన్నారు. ఈ క్రమంలో మధ్యప్రదేశ్‌తో రూ. 30,77,000 కోట్ల విలువైన అవగాహన ఒప్పందాలపై సంతకాలు జరిగాయని అమిత్ షా ప్రస్తావించారు. రెండు రోజుల్లో రెండు వందలకు పైగా భారతీయ కంపెనీలు, రెండు వందలకు పైగా గ్లోబల్ కంపెనీల %జజుూ%లు, ఇరవైకి పైగా యూనికార్న్ వ్యవస్థాపకులు, యాభైకి పైగా దేశాల ప్రతినిధులు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు వచ్చారని గుర్తు చేశారు. మధ్యప్రదేశ్ ఆహార ప్రాసెసింగ్‌కు కూడా ఒక ముఖ్యమైన రాష్ట్రంగా పరిగణించబడుతుందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు వచ్చిన వారికి మంచి వాతావరణం లభిస్తుందని తాను హామీ ఇస్తున్నట్లు చెప్పారు అమిత్ షా. అంతేకాదు ఎంపీ మన దేశ గొప్ప వారసత్వాన్ని కూడా గుర్తు చేస్తుందని అమిత్ షా పేర్కొన్నారు. దీంతోపాటు 2047 నాటికి మన దేశం ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇందులో మధ్యప్రదేశ్ ముఖ్యమైన సహకారాన్ని కలిగి ఉంటుందన్నారు. ఈ క్రమంలో భారతదేశం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని, వివిధ రంగాలలో మధ్యప్రదేశ్ ప్రభుత్వం రూపొందించిన విధానాలు భారతదేశాన్ని తయారీ కేంద్రంగా మార్చడంలో సహాయపడతాయన్నారు. ఇక్కడ అభయారణ్యం, నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తి కూడా ఉందన్నారు. రెండు రోజుల పాటు జరిగిన ఈ ప్రపంచ పెట్టుబడిదారుల సదస్సును ఫిబ్రవరి 24న ప్రధాని మోదీ ప్రారంభించారు. ఇది ఫిబ్రవరి 25న ముగిసింది. దేశంలోని అనేక మంది కీలక పారిశ్రామికవేత్తలు ఈ శిఖరాగ్ర సమావేశానికి హాజరయ్యారు. ఈ క్రమంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టనున్నట్లు ప్రకటించారు.

# ఎన్ని ఇబ్బందులు వచ్చినా కలిసే ఉంటాం..

-మొదటిపేజీ తరువాయి

ఆయనకు హ్యాట్సాఫ్.. అలాంటి వారిని ఎదుర్కోవాలంటే ఎంతో ధైర్యం, తెగువ ఉండాలి. నిన్న సభలో గొడవ చేసిన వైకాపా నేతలు .. గవర్నర్‌గారు సుప్రీంకోర్టు జడ్జిగా ఉన్నప్పుడు ఆయన కళ్లలోకి చూడగలిగేవారా? చట్టాలు చేయాల్సిన వారే ఉల్లంఘిస్తే ఎలా?

నిన్న సభలో గొడవ జరుగుతుంటే.. వైకాపా విధ్వంస విధానాలు గుర్తొచ్చాయి. ప్రజావేదిక కూల్చివేసిన తీరు, 200 పైచిలుకు ఆలయాలు కూల్చివేత, డాక్టర్ సుధాకర్ చనిపోయిన విధానం, జంగారెడ్డిగూడెం కల్తీసారా మరణాలు, సుప్రీంకోర్టు జడ్జిపై లేఖ రాయడం, హైకోర్టు న్యాయమూర్తులపై సోషల్ మీడియాలో విమర్శలు చేయడం, పత్రికాధిపతులపై దాడులు, మడ అడవుల విధ్వంసం, చంద్రబాబును 53 రోజులు జైల్లో పెట్టిన విధానం, అమరావతి రైతులను రక్తం వచ్చేట్టు కొట్టి, కేసులు పెట్టిన తీరు, తిరుపతి కల్తీ లడ్డూ ఘటనలు గుర్తొచ్చాయి. అసెంబ్లీలోనే ఈ స్థాయిలో ప్రవర్తిస్తే.. బయట కూడా ఇలాంటి గొడవలే జరుగుతాయి. ఇది మారాలి అని ప్రజలకు చెబితే.. మనల్ని అత్యధిక మెజార్టీతో ఇక్కడ కూర్చోబెట్టారు" అని పవన్ అన్నారు.



**ఎన్ని ఇబ్బందులు వచ్చినా కలిసే ఉంటాం..**

"ఎన్డీయే సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్నారు. వైకాపా నేతల తీరుపట్ల.. గవర్నర్‌కు మేం క్షమాపణలు చెబుతున్నాం. మా తప్పు లేకున్నా గవర్నర్‌కు క్షమాపణలు చెబుతున్నాం. గత ప్రభుత్వం రాజధాని విషయంలో మూడు ముక్కలాట ఆడింది. వారి హయాంలో శాంతి భద్రతలు క్షీణించాయి. ఒకే రోజు 13,326 గ్రామసభలు నిర్వహించి ప్రపంచ రికార్డు నెలకొల్పాం. గత ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం 1800 కి.మీ సీసీ రోడ్లు వేసింది. మా ప్రభుత్వం వచ్చిన 6 నెలల్లోనే 4వేల కి.మీకు పైగా సీసీ రోడ్లు వేశాం. 22వేలకు పైగా గోకులాలు నిర్మించాం. గత ప్రభుత్వం జల్‌జీవన్ మిషన్ నిధులు దుర్వినియోగం చేసింది. వైకాపా హయాంలో అటవీశాఖమంత్రి 77 ఎకరాల అటవీభూమి ఆక్రమించారు. రాష్ట్రంలో ఎర్రచందనం కొట్టి తరలిస్తుంటే కర్ణాటక అటవీ అధికారులు పట్టుకున్నారు. ఆ ఎర్రచందనం వేలం వేస్తే కర్ణాటకకు రూ.185 కోట్ల ఆదాయం వచ్చింది. సీఎం కృషి వల్లే విశాఖ ఉక్కు పరిశ్రమను రక్షించుకున్నాం. గత ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ప్లాట్లు వేసేందుకు సిద్ధపడింది.

సంకీర్ణ ప్రభుత్వం సవాళ్లతో కూడుకున్నది. ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం నిలబడి ఉన్నాం. ఎన్ని ఇబ్బందులు వచ్చినా.. 15ఏళ్ల పాటు ఎన్డీయే కూటమి అధికారంలో ఉంటుంది. మేం కలిసి లేకుంటే ప్రజలకు ద్రోహం చేసినట్టే. మమ్మల్ని అగౌరవ పరిచేలా మాట్లాడినా కలిసే ఉంటాం. గవర్నర్ గారికి గౌరవం ఇవ్వని పార్టీ ఈ సభలోకి రాకూడదు" అని పవన్ అన్నారు.

# ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సింది మేం కాదు.. ప్రజలు


-మొదటిపేజీ తరువాయి

16,384 టీచర్ పోస్టులు భర్తీ చేస్తాం. మే నెలలో తల్లికి వందనం పథకం అమలు చేస్తాం. ఎంత మంది పిల్లలున్నా అందరికీ అమలు చేస్తాం. కేంద్ర పథకాలకు ఇచ్చిన గ్రాంట్‌ను కూడా గత ప్రభుత్వం వాడేసింది. జల్‌జీవన్ కోసం రూ.80వేల కోట్లు కావాల్సి ఉంటే.. గత ప్రభుత్వం కేవలం రూ.20వేల కోట్లు అడిగింది. అందరూ గర్వపడేలా రాజధాని నిర్మిస్తాం"

"గత ప్రభుత్వంలో రంగుల పిచ్చి ఎక్కువయ్యింది.. సర్వే రాళ్లపైనా బొమ్మలు వేసుకున్నారు. పేదరికం లేని సమాజాన్ని తయారు చేయడమే మా లక్ష్యం. ఇళ్లు లేని పేదలకు ఐదేళ్లలో ఇళ్లు నిర్మిస్తాం. గ్రామీణ పేదలకు 3 సెంట్ల ఇంటి స్థలం ఇస్తాం. ఉగాది రోజున పీ-4 విధానాన్ని ఆవిష్కరిస్తాం. 20లక్షల ఉద్యోగాల కల్పన మా ప్రభుత్వ బాధ్యత. రూ.6.50లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూ పూర్తి చేశాం. తాజా పెట్టుబడుల ద్వారా 5లక్షల ఉద్యోగాలు వస్తాయి. నిరుద్యోగులకు నెలకు రూ.3వేలు భృతి ఇస్తాం"అని సీఎం ప్రకటించారు.

అసెంబ్లీ వేదికగా రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలుపై సీఎం చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రతి హామీని తప్పకుండా అమలు చేసి తీరుతామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. తల్లికి వందనం సహా.. అనేక పథకాల అమలును ఈ సందర్భంగా సీఎం ప్రస్తావించారు. తల్లికి వందనం పథకం అమలు వ్యవహారంపై మాట్లాడిన సీఎం.. ఈ పథకాన్ని మే నెలలో అమలు చేస్తామని చెప్పారు. ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా.. పథకాన్ని అమలు చేస్తామన్నారు. మే నెలలో ఈ పథకం డబ్బులు ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని చెప్పారు.

రైతుకు భరోసా కల్పించే విషయంలో తాము చెప్పినట్లుగానే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామన్నారు సీఎం. అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా కేంద్రం ఇచ్చే కిసాన్ సమ్మాన్ నిధి యోజన రూ. 6000, రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ. 14 వేలు కలిపి మొత్తం రూ. 20వేలు ఇస్తామన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన ప్రతిదీ అమలు చేస్తామని అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి మరోసారి ఉద్ఘాటించారు. ఇక దివ్యాంగులకు రూ. 3 వేల నుంచి రూ. 6 వేలు పింఛను



పెంచామన్నారు. సాధారణ పింఛన్‌ను రూ. 3 వేల నుంచి 4 వేలకు పెంచామన్నారు. రూ. 33 వేల కోట్ల రూపాయలు ప్రతి సంవత్సరం పింఛన్లు ఇచ్చే దేశంలోనే ఏకైక కార్యక్రమం ఇది అని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. ఎన్ని కష్టాలు ఉన్నా గవర్నమెంట్, రిటైర్డ్ ఎంప్లాయిస్ అందరికీ సమయానికి జీతాలు ఇస్తున్నామని, ఈ విషయాన్ని గర్వంగా చెబుతున్నామని సీఎం చెప్పారు.

వైసీపీ ప్రభుత్వం వచ్చాక.. అన్న క్యాంటిన్లు మూసేశారని.. ఇప్పుడు తాము తిరిగి ప్రారంభించామన్నారు. పేదలకు దీపం కార్యక్రమం ద్వారా 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తామని హామీ ఇచ్చామని.. ఆ హామీని అమలు చేస్తున్నట్లు సీఎం ప్రకటించారు. ఈ పథకం ద్వారా 93 లక్షల మందికి దీపం 2 అందుతోందన్నారు. వచ్చే విద్యాసంవత్సరానికి డీఎస్సీ సెలక్షన్ పూర్తి చేసి బడులు తెరుస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఇక మత్స్యకారులకు సైతం అండగా ఉంటామని సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు. మత్స్యకారులకు రూ. 20 వేలు ఇస్తామన్నారు. ప్రతి సంవత్సరం వారికి హాలిడే ఇస్తామని.. ఆ హాలిడే కంటే ముందుగానే ఆర్థిక సాయం చేసి ఆదుకుంటామన్నారు.

**డీఎస్సీపై సీఎం చంద్రబాబు కీలక ప్రకటన**

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మండిపడ్డారు. మంగళవారం అసెంబ్లీలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్ నిర్మాణమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే అభివృద్ధి జరుగుతోందని ఆయన స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్రం అన్ని విధాలా సాయం చేస్తోందన్నారు. కేంద్రమే సాయం చేసి ఉండకపోతే.. మనకు మరిన్ని ఇబ్బందులు వచ్చి ఉండేవన్నారు. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీని సీఎం చంద్రబాబు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వెంటిలేటర్‌పై ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గాడిన పెడుతున్నామని చెప్పారు. గతంలో కౌరవ సభ.. ఇప్పుడు గౌరవ సభ అంటూ సీఎం చంద్రబాబు అభివర్ణించారు. అసెంబ్లీ అంటే దేవాలయంతో సమానమని తెలిపారు. అసెంబ్లీలో సోమవారం జరిగిన పరిణామాలు ఒక చీకటి రోజు అని తెలిపారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తాననే వ్యక్తిని.. తన రాజకీయ జీవితంలో చూడటం ఇదే తొలిసారిని సీఎం చంద్రబాబు వ్యంగ్యంగా అన్నారు.

ప్రతిపక్ష హోదా డిమాండ్ ఏ విధంగా సబబు అనేది ప్రజలు ఆలోచించాలన్నారు. ప్రతిపక్ష హోదా మేం ఇచ్చేది కాదు.. ప్రజలు ఇవ్వాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. మా స్వార్థ ప్రయోజనాల కోసం తాము కలవ లేదని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసమే కూటమిగా ఏర్పాడ్డామన్నారు. గత ప్రభుత్వ హయాంలో పేదలకు అన్నం పెట్టే అన్న క్యాంటీన్లు సైతం మూసివేశారని గుర్తు చేశారు. కానీ తాము 204 అన్న క్యాంటీన్లు పునః ప్రారంభించామన్నారు. హామీల అమలుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా వివరించారు. అలాగే హామీల అమలుకు చిత్తశుద్ధితో పని చేస్తున్నామన్నారు. పెన్షన్లను రూ.4 వేలకు పెంచామని.. అదే దివ్యాంగులకు పెన్షన్ రూ.6 వేలకు పెంచామని సీఎం చంద్రబాబు తెలిపారు. గత వైసీపీ పాలనలో గ్రోత్ రేట్ ఎలా తగ్గిందో స్లైడ్స్‌తో సోదాహరణగా సీఎం చంద్రబాబు వివరించారు. 2024-25లో 12.94 శాతం గ్రోత్ వచ్చిందన్నారు. వైసీపీకి ఎన్డీఏకు ఓ ఏడాది సంపదలో తేడా రూ. 62 వేల కోట్లని ఆయన పేర్కొన్నారు. రూ. 9,54,576 కోట్లు అప్పులు పెట్టారని తెలిపారు. గ్రోత్ రేట్‌ను డబుల్ చేయగలిగితే.. నాలుగున్నర రెట్ల ఆదాయం పెరుగుతోందని చెప్పారు. దేశంలో అత్యధికంగా తలసరి ఆదాయం ఎక్కడా అంటే తెలంగాణలో అని తేలిందని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

# వాస్తవాలకు విరుద్ధంగా గవర్నర్ ప్రసంగం

-మొదటిపేజీ తరువాయి

గవర్నర్ ప్రసంగంలో కల్పించినట్టు రాశారని వరుదు కళ్యాణి అన్నారు. తాము ఇంగ్లీష్ స్పీచ్‌లో ఉన్నదే చెప్తామంటూ మంత్రి లోకేష్ వితండ వాదం చేశారు. మంత్రులు మాటిమాటికీ అడ్డు తగలడంపై విపక్ష నేత బొత్స అభ్యంతరం వ్యక్తం చేశారు. మంత్రుల తీరుపై బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. ఉద్యోగాలు ఇచ్చేశాం అని ఎలా చెప్తారంటూ బొత్స అభ్యంతరం తెలిపారు. కేంద్ర ప్రభుత్వం టీడీపీ, జనసేన పై ఆధారపడి ఉన్నా ప్రత్యేక హోదా సాధించలేదన్న వరుదు కళ్యాణి వ్యాఖ్యల పట్ల మంత్రి నారా లోకేష్ మళ్లీ అభ్యంతరం తెలిపారు.

మేం కేంద్రానికి బేషరతుగా మద్దతు ఇచ్చాం.. మా మీద కేంద్ర ప్రభుత్వం ఆధారపడిందని ఏనాడూ అనలేదంటూ మంత్రి లోకేష్ చెప్పుకొచ్చారు. మంత్రి లోకేష్ వ్యాఖ్యలపై విపక్ష నేత బొత్స సత్యనారాయణ అభ్యంతరం వ్యక్తం చేస్తూ.. కేంద్రంలో ఉన్నది వీళ్ల ఉమ్మడి ప్రభుత్వం కాదా..?. మా మీద ఆధారపడలేదని చెప్తారా..?. రాష్ట్ర ప్రయోజనాల కోసమన్నారు. అదే మా సభ్యురాలు చెప్తున్నది. 2014 నుండి 2019 మధ్యలో ప్యాకేజీ కోసం హోదాను వదిలేయలేదా..?" అంటూ విపక్ష నేత బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు.

గవర్నర్ ప్రసంగం వాస్తవాలకు విరుద్ధంగా ఉందని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి మండిపడ్డారు. "చంద్రబాబు పాలన గొప్పలు చెప్పుకుంటున్నారు.. కానీ ఓటేసిన జనం చెప్పులతో కొట్టుకుంటున్నారు. తొమ్మిది నెలల్లో రైతులు, మహిళలు, పేదల జీవితాలు తలకిందులైపోయాయి. సూపర్ 6 పథకాలకు ఎగనామం పెట్టడం సుపరిపాలనా..?. ఉద్యోగులకు డీఏ, ఐ ఆర్, పీ ఆర్ సీ ఇవ్వకపోవడమే సుపరిపాలనా..?. అమ్మ ఒడి, రైతు భరోసా ఎగ్గొట్టడం సుపరిపాలన అవుతుందా.?" అంటూ వరుదు కళ్యాణి నిలదీశారు.

"రూ.15 వేల కోట్ల విద్యుత్ ఛార్జీల భారం మోపారు. 60 శాతం నిత్యవసర వస్తువుల ధరలు పెంచారు. 4 లక్షలు ఉద్యోగాలు ఇచ్చేశాం అని చెప్పారు..ఎక్కడ ఇచ్చారు..? చూపించండి. గత ప్రభుత్వ హయాంలో వైఎస్ జగన్ జగన్ 6 నెలల్లో లక్షా 25 వేల ఉద్యోగాలు ఇచ్చారు. కూటమి ప్రభుత్వం.. తొలి సంతకం పెట్టిన మెగా డీఎస్సీని కూడా పూర్తి చేయలేదు. జాబ్ క్యాలెండర్ ఇస్తామని కూడా ఇవ్వకుండా మోసం చేశారు. టీడీపీ పై ఆధారపడ్డ కేంద్ర ప్రభుత్వం ఉన్నా ప్రత్యేక హోదాను సాధించలేదు" అని వరుదు కళ్యాణి దుయ్యబట్టారు.



**గవర్నర్ ప్రసంగంలో దశ లేదు, దిశలేదు .. మీడియాతో బొత్స**

గవర్నర్ ప్రసంగంలో దశ లేదు.. దిశలేదు.. ఓ క్లారిటీ లేదని విపక్ష నేత బొత్స సత్యనారాయణ అన్నారు. శాసనమండలి మీడియా పాయింట్‌లో బొత్స మీడియాతో మాట్లాడారు. గవర్నర్ చాలా శ్రమించి ప్రసంగం కొనసాగించారు. ఆయన ప్రసంగంలో దశలేదు.. దిశలేదు. ఓ క్లారిటీ లేదు. సుప్రీంకోర్టు జడ్జీగా పనిచేసిన వ్యక్తితో అబద్దాలు, అసత్యాలు చెప్పించారు.

19 మంది వీసీలతో బలవంతంగా రాజీనామాలు చేయించారు. వీసీలు తమ రాజీనామాల లేఖలో ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి, హయ్యర్ ఎడ్యుకేషన్ ఛైర్మన్ నుండి ఫోన్స్ వచ్చాయని, అందుకే రాజీనామా చేశామని పేర్కొన్నారు. వీసీలు రాజీనామాలపై కమిటీ వేయాలని డిమాండ్ చేశాం.. వేస్తామన్నారు. తర్వాత మాట మార్చారు. 19 మంది వీసీల రాజీనామా లేఖల్ని బయట పెట్టాలి. ఒకేసారి అంతమంది వీసీలు ఎందుకు రాజీనామా చేశారో చెప్పాలి. ప్రభుత్వాలు వస్తుంటాయి.. మారుతుంటాయి. అది వ్యవస్థ.. దాన్ని మార్చితే ఎలా? ప్రజా వ్యతిరేక, ప్రజలకు మేలు చేయలేని స్థితిలో ప్రభుత్వం ఉంది. సందర్భం, సమయం కానీ అంశాలు సభలో మాట్లాడం సమంజసం కాదు. విద్యార్థుల భవిష్యత్‌తో ఆటలాడుతున్నారు. మంత్రి లోకేష్ ఏం మాట్లాడుతారో ఆయనకే తెలియదు. గ్రూప్ 2 మెయిన్స్‌పై లోకేష్ ట్వీట్ చేశారు.. మేం మా అభిప్రాయం చెప్పాం. వాకౌట్ చేయడానికి రెండు కారణాలు.ప్రసంగంలో దశ ,దిశ లేదు. గవర్నర్‌తో విధ్వంసం అనే మాట మాట్లాడించొచ్చా? మాట్లాడిన దాంట్లో కూడా అద్భుతాలు ఉన్నాయా అంటే అది లేదు.2047కి సూపర్ టెండర్ అంట..అంటే సూపర్ సిక్స్ పోయిందా?' అని ప్రశ్నించారు

అందుకోసమే అసెంబ్లీకి రాలేదు.. బొత్స సత్యనారాయణ షాకింగ్ కామెంట్స్

అమరావతి: అసెంబ్లీ సమావేశాల్లో ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగం సత్యదూరంగా ఉందని మాజీ మంత్రి, వైసీపీ అగ్రనేత బొత్స సత్యనారాయణ అన్నారు. గవర్నర్ ప్రసంగంలో క్లారిటీ లేదన్నారు. . గత ప్రభుత్వం చేసిన విధ్వంసం అంటూ గవర్నర్ ప్రసంగించడం కరెక్ట్ కాదని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 21 యూనివర్సిటీ వీసీలలో 19 మందిని రాజీనామా చేయించారని అన్నారు. కూటమి ప్రభుత్వం బలవంతంగా వీసీలను రాజీనామా చేయించిందని మండిపడ్డారు. వీసీల రాజీనామాపై విచారణ జరిపించాలని బొత్స సత్యనారాయణ డిమాండ్ చేశారు. సందర్భం కాని అంశాలను మంత్రి నారా లోకేష్ సభలో మాట్లాడుతున్నారని చెప్పారు. వైసీపీ నేతలను బెదిరించే విధంగా లోకేష్ మాట్లాడుతున్నారని బొత్స సత్యనారాయణ ఫైర్ అయ్యారు. ఆ బెదిరింపులకు భయపడేది లేదు.. అవసరమైతే విచారణ చేసుకోవాలని బొత్స సత్యనారాయణ సవాల్ విసిరారు. గ్రూప్ 2 పరీక్షల్లో కూటమి ప్రభుత్వం అభ్యర్థులను మభ్యపెట్టిందని విమర్శించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు రాజకీయ అవగాహన లేదని.. ఆవేశంతో మాట్లాడి ఉంటారని బొత్స సత్యనారాయణ అన్నారు. పవన్ కల్యాణ్ అపోజిషన్‌లో ఉంటానంటే తమకు అభ్యంతరం లేదని చెప్పారు. తాము పదవులను కాపాడు కోవటానికి అసెంబ్లీకి హాజరు కాలేదని స్పష్టం చేశారు. ఎటువంటి పరిస్థితితులు ఎదుర్కోటానికి అయినా తాము సిద్ధంగా ఉన్నామని బొత్స సత్యనారాయణ తెలిపారు.

## ఆకర్షణీయమైన పెట్టుబడులకు గమ్యస్థానం ఏపీ

-మొదటిపేజీ తరువాయి

అమరావతి

సులభతర వాణిజ్య విధానం (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) పై మంగళవారం ఢిల్లీ నుండి కేబినెట్ కార్యదర్శి డా.టివి సోమనాధన్ సిఎస్ లతో వీడియో సమావేశం నిర్వహించారు. గత ఏడాది డిసెంబర్ 13-15 తేదీల్లో ప్రధానమంత్రి అధ్యక్షతన జరిగిన ప్రధాన కార్యదర్శుల జాతీయ సమావేశంలో సులభతర వాణిజ్య విధానానికి సంబంధించి నిబంధనలు, విధానాలనుసంస్కరించడంలో, సరళీకరించడం లో రాష్ట్రాలకు సహాయం చేయడానికి కేబినెట్ సెక్రటేరియట్లో కార్యదర్శి స్థాయి కోఆర్డినేటింగ్ అధికారి నేతృత్వంలో డీరెగ్యులేషన్ సెల్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అంతేగాక కంప్లైయన్స్ తగ్గింపు మరియు డీరెగ్యులేషన్‌పై టాస్క్‌ఫోర్స్‌గా వ్యవహరిం చడానికి క్యాబినెట్ సెక్రటరీ అధ్యక్షతన కార్యదర్శుల కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈప్రక్రియలో భాగంగా కేబినెట్ కార్యదర్శి సోమనాధన్ సిఎస్ లతో వీడియో సమావేశం ద్వారా మాట్లాడుతూ కంప్లయెన్స్ భారాన్ని తగ్గించేందుకు డీరెగ్యులేషన్ సెల్ కు తగిన తోడ్పాటును అందించేందుకు పలువురు కార్యదర్శులతో కూడిన ప్రత్యేక టాస్కుఫోర్సు కమిటీని కూడా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈకమిటీలో సభ్యులైన కార్యదర్శులు మార్చి నుండి రాష్ట్రాల్లో పర్యటిస్తారని వారు పర్యటనకు వచ్చినపుడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్థాయిలో ఒక ఇంటర్డెక్టరీ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని సిఎస్ లకు సూచించారు. సులభతర వాణిజ్యానికి సంబంధించి వివిధ రాష్ట్రాలు అనుసరిస్తున్న ఉత్తమ విధానాలను కేంద్రం స్వాగతిస్తుందని కేబినెట్ కార్యదర్శి సోమనాధన్ తెలిపారు. ఈవీడియో సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ సులభతర వాణిజ్య విధానంలో భాగంగా కంప్లైయన్స్ బర్డెన్ తగ్గించడం లేదా రెగ్యులేటరీ కంప్లైయన్స్ బర్డెన్‌ను తగ్గించడం కార్యక్రమం అమలులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చురుగ్గా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు.రాష్ట్రం ఇప్పటివరకు 60 కి పైగా నిబంధనలలో 632 సమ్మతిని తగ్గించిందని వివరించారు.ఏడాది కాలంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కంప్లెయెన్స్ బర్డెన్ తగ్గించే కార్యక్రమం కింద తిరిగి ఊపందుకోవడానికి కృషి జరుగుతోందని చెప్పారు.రాష్ట్రంలో ఈకార్యక్రమం అమలును పర్యవేక్షించడానికి సిఎస్ నేతృత్వంలో ఒక సాధికార కమిటీని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు.వివిధ విభాగాలు సమర్పించిన సమ్మతి తగ్గింపు ప్రతిపాదనలను కూడా ఈసాధికార కమిటీ సమీక్షించడంతో పాటు అందుకు తగినట్లుగా తగిన ఆదేశాలను జారీ చేస్తుంది చెప్పారు.

దేశంలో అత్యంత ఆకర్షణీయమైన పెట్టుబడులకు గమ్యస్థానంగా మారాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ (వ్యాపార సంస్కరణ కార్యాచరణ ప్రణాళిక. కార్యక్రమానికి ప్రాధాన్యతను ఇస్తోందని సిఎసి విజయానంద్ కేబినెట్ కార్యదర్శికి వివరించారు.2025 ప్రారంభం నుండి ఇప్పటి వరకూ 7 విభాగాలలో 60 కి పైగా భారమైన సమ్మతిని తగ్గించడం జరిగిందన్నారు.అంతేకాకుండా వ్యాపార వాతావరణాన్ని మరింత క్రమబద్ధీకరించడానికి మరింత భారమైన నిబంధనలను గుర్తించడానికి మరియు తగ్గించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని సిఎస్ చెప్పారు.మార్చి 1వ వారంలోగా మిగిలిన సమ్మతులను హాజరయ్యేలా చూసుకోవాలని సిఎస్ ఆయా విభాగాలను ఆదేశించారు.రాష్ట్రంలో వ్యాపారాన్ని సులభతరం చేసే స్థితిని సమీక్షించడానికి మరియు మన రాష్ట్రం నుండి ఉత్తమ పద్ధతులను ఇతర రాష్ట్రాలకు తీసుకెళ్లడానికి భారత ప్రభుత్వం నుండి ఒక బృందం మార్చి 1వ వారంలో రాష్ట్రాన్ని సందర్శించ నుందని తెలిపారు.అదే విధంగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఉత్తమ పద్ధతుల ఆధారంగా ఈబృందం కొన్ని సూచనలను కూడా ఇస్తుందని భావిస్తున్నట్టు సిఎస్ విజయానంద్ పేర్కొన్నారు.

ఈవీడియో సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అనంతరాము,బి.రాజశేఖర్, వాణి ప్రసాద్,ముఖ్య కార్యదర్శులు ముకేశ్ కుమార్ మీనా,శశి భూషణ్ కుమార్,ఎస్ సురేశ్ కుమార్,కార్యదర్శులు డా.ఎన్.యువరాజ్, ఎంఎం నాయక్,సౌరవ్ గౌర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## వల్లభనేని వంశీకి 20 ప్రశ్నలు..



-మొదటిపేజీ తరువాయి

సత్యవర్ధన్‌ను అపహరించిన కేసులో గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైకాపా నేత వల్లభనేని వంశీ ని కస్టడీకి తీసుకున్న పోలీసులు మొదటి రోజు రెండున్నర గంటలపాటు విచారించారు. కిడ్నాప్ కేసులో పలు ఆధారాలను వంశీ ముందు ఉంచిన పోలీసులు.. 20కి పైగా ప్రశ్నలు సంధించినట్టు సమాచారం. కీలక ప్రశ్నలకు తనకు ఏమీ తెలియదని చెప్పిన వంశీ.. సత్యవర్ధన్ కిడ్నాప్ కేసుకు, తనకు ఏం సంబంధం లేదని బుకాయించే ప్రయత్నం చేసినట్టు తెలిసింది. సత్యవర్ధన్ స్టేట్‌మెంట్ ఆధారంగా.వంశీని ముగ్గురు ఏసీపీలు విచారించారు. మరో వైపు వంశీ రిమాండ్‌ను విజయవాడలోని ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టు పొడిగించింది. గతంలో విధించిన రిమాండ్ గడువు నేటితో ముగియనుండటంతో జైలు నుంచే వంశీని వర్చువల్‌గా జడ్జి ఎదుట పోలీసులు హాజరుపరిచారు. అనంతరం న్యాయమూర్తి మార్చి 11 వరకు రిమాండ్‌ను పొడిగిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

## మరో ఇన్నర్ రింగ్ రోడ్డు

**తిరుపతి :** ఆంధ్రప్రదేశ్‌లో మరో రింగ్ రోడ్డుకు సంబంధించి ప్రతిపాదనలు వచ్చాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాతినిథ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో పెద్దఎత్తున రోడ్లను అభివృద్ధి చేయనున్నారు. రూ.506 కోట్ల అంచనా వ్యయంతో కుప్పానికి రింగు రోడ్డు, అంతర్రాష్ట్ర రహదారుల అభివృద్ధికి, వంతెనలకు ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ రింగ్ రోడ్డు, మిగిలిన పనులకు సంబంధించి ఆర్అండ్‌బీ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించారు. కుప్పం పట్టణానికి ఇన్నర్ రింగు రోడ్డును పూర్తి చేసేందుకు రూ.54 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశారు అధికారులు. ప్రస్తుతం ఉన్న రోడ్లని మరో 5 కిలోమీటర్లు నిర్మించి రోడ్డును పూర్తి చేస్తారు.కుప్పం నియోజకవర్గంలో 11 బ్రిడ్జిలను నిర్మించేందుకు 16వ ఆర్థిక సంఘం నిధులు రూ.38.50 కోట్లతో ప్రతిపాదనలు పంపించినట్లు అధికారులు చెబుతున్నారు. అలాగే నియోజకవర్గంలో 89 కిలోమీటర్ల రోడ్లను రూ.41.15 కోట్ల నాబార్డు నిధులతో అభివృద్ధి చేయనున్నారు. 67 కిలోమీటర్లున్న 8 రోడ్లను సీఆర్ఎఫ్ నిధులు రూ.134 కోట్లతో అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదించారు అధికారులు. కుప్పం ఆంధ్రప్రదేశ్ సరిహద్దు ప్రాంతంగా ఉంది.. అందుకే అంతర్రాష్ట్ర రహదారుల కనెక్టివిటీ పెంచేందుకు రూ.178.51 కోట్లతో ప్రతిపాదనలు పంపించామంటున్నారు అధికారులు. 43 కిలోమీటర్ల రోడ్లను కూడా 5 పనులుగా మంజూరుకు ప్రతిపాదించారు అధికారులు.చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యాక రెండుసార్లు కుప్పంలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఆయనే స్వయంగా ప్రజల నుంచి పలు అర్జీలు స్వీకరించారు. 27 కిలోమీటర్లున్న 5 రోడ్లను అభివృద్ధి చేయాలని ప్రజలు అర్జీల్లో కోరారు. సానుకూలంగా చంద్రబాబు సానుకూలంగా స్పందించగా.. ఆ రోడ్లకు రూ.58 కోట్ల ఖర్చు అవుతుందని అంచనా వేస్తున్నారు. ఈ మేరకు దాన్ని కూడా తాజా ప్రతిపాదనల్లో పెట్టారు అధికారులు. అంతేకాదు కుప్పంలో అభివృద్ధి పనుల కోసం నిధుల్ని కూడా కేటాయిస్తున్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు సొంత నియోజకవర్గంలో పనులపై స్పెషల్‌గా ఫోకస్ పెట్టారు.. ఇటీవల నిధులు కేడా కేటాయించారు. తాజాగా రోడ్ల అంశంపై ఫోకస్ పెట్టారు. . మిగిలిన పనుల్ని చేపట్టారు.

# శివయ్యకు పట్టు వస్త్రాల సమర్పణ





శ్రీకాళహస్తి, స్వర్ణసాగరం

శ్రీకాళహస్తి ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం నందు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం జరుగుతున్నాయి ప్రభుత్వం తరపున శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్లకు స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ తో కలిసి పట్టు వస్త్రాలను సమర్పించిన దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి . శ్రీకాళహస్తి మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా 5 వ రోజు ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం నందు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా



మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్లకు స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ లతో కలిసి పట్టు వస్త్రాలను దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సమర్పించారు. అనంతరం మంత్రి ధ్వజ స్తంభానికి నమస్కరించుకుని స్వామి వారిని జ్ఞాన ప్రసునాంబిక అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆశీర్వచన మండపంలో వేదమంత్రోచ్చారణతో వేద పండితులు ఆశీర్వదించారు. స్వామి వారి తీర్థప్రసాదాలు, శ్రీకాళహస్తి స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ కమిషనర్ రామారావు , ఎస్పీ హర్ష వర్ధన్ రాజు , శ్రీకాళహస్తి దేవస్థానం కార్య నిర్వహణ అధికారి బాపిరెడ్డి, శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి ,దేవస్థానం డిప్యూటీ ఈవో ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఆలయ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# 'పది'లో ఉత్తమ ఫలితాలు సాధించండి

## -డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు

స్వర్ణసాగరం - శ్రీకాళహస్తి :

పదవ తరగతిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ప్రముఖ సంఘ సేవకులు, శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు సూచించారు. వచ్చే నెల 17వ తేదీ నుంచి 10వ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు శ్రీకాళహస్తి మండల పరిధిలో ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షసామాగ్రి పంపిణీ చేస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం ఆయన ఓబులాయపల్లిలో 18మంది, బీవీపురంలో 13మంది, వాంపల్లిలో 25మంది, వేడాంలో 49మంది విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందించారు. ఈ సందర్భంగా కోటేశ్వరబాబు మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యం ఏర్పాటు చేసుకోవాలన్నారు. అలా లక్ష్యం ఏర్పాటు చేసుకుని



పట్టుదలతో చదివితే సులభంగా తాము అనుకున్న గమ్యం చేరుతారన్నారు. విద్యార్థి దశలో పదవ తరగతి ఎంతో కీలకమన్నారు. ఈ విషయం గుర్తెరిగి విద్యార్థులు బాగా చదవి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయన కోరుకున్నారు. విద్యార్థులకు క్రమశిక్షణ ఎంతో అవసరం అన్నారు. క్రమశిక్షణ గల విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకుంటారన్నారు. పదవ తరగతిలో ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధించి పాంశాల, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కోటేశ్వరబాబు కోరుకున్నారు. ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులకు తనవంతు సహకారం అందివ్వాలనే ఆశయంతో ఈ సేవా కార్యక్రమం చేస్తున్నట్లు కోటేశ్వరబాబు ఈ సందర్భంగా చెప్పారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామన్నారు. సోమ వారంతో శ్రీకాళహస్తి మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో చదివే 10వ తరగతి విద్యార్థులందరికీ విద్యాసామగ్రిని అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఓబులాయపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు షాధిక్ భాష, బీవీపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ కుమార్, వాంపల్లి ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం రాజు, వేడాం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీపీ చలం పాల్గొన్నారు.

# బైక్ చోర్లు అరెస్ట్

**9 బైకులు విలువ సుమారు రూ.6.65 లక్షలు.**

స్వర్ణ సాగరం,సూళ్లూరుపేట ఫిబ్రవరి 25 :



కొంతకాలంగా బైక్ చోరీల ఎక్కువ కవడంతో ప్రత్యేక దృష్టిను సారించిన సూళ్లూరుపేట పట్టణ సీఐ,ఎస్సైలు ఎట్టకేలకు మంగళవారం చాకచక్యంగా ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు.మంగళవారం సూళ్లూరుపేట రక్షకభట నిలయంలో చోటు చేసుకున్న మీడియా సమావేశంలో సిఐ యం.మురళీకృష్ణ మాట్లాడుతూ బైక్ దొంగతనాలకు పాల్పడే ముగ్గురు నిందితుల వివరాలను వెల్లడించారు. నిందితులు ఇట్టా మహేంద్ర అలియాస్ (మహీ) (19సం) ,షేక్ ఉజామ(23 సం),కంకి వంశి (24 సం),టి.టి కట్ల గ్రామం,కుదిరి గ్రామ పంచాయతి,ప్రస్తుతం వీరంతా పట్టణంలోని బాపూజీ కాలనీలో నివసిస్తున్నట్లు తెలిపారు.సూళ్లూరుపేట పట్టణము మరియు పరిసర ప్రాంతాలలో కొంతకాలంగా బైకులు చోరీలకు గురవుతున్నట్లు పోలీసుల దృష్టికి రావడంతో వీటిపై ప్రత్యేక దృష్టి సారించిన సూళ్లూరుపేట పోలీసులు మంగళవారం ముగ్గురు బైక్ చోరీలకు పాల్పడుతున్న నిందితులను సూళ్లూరుపేట పట్టణంలో అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టగా ఈజమనీ,చెడు వ్యసనాలకు బానిసై వాహనాల్ల చోరీల మార్గాన్ని ఎంచుకుని ఇళ్ల వద్ద పార్కింగ్ చేసి ఉంచిన వాహనాలను ఎంతో చాకచక్యంగా అపరించుకు వెళ్లి సదరు వాహనాలను అమ్మి జల్సాలకు పాల్పడుతు పట్టణ మరియు పరిసర ప్రాంతాలలో చోరీలకు పాల్పడినట్టు పోలీసుల విచారణలో వెల్లడించారని స్థానిక సూళ్లూరుపేట సీఐ ఎం.మురళీకృష్ణ తెలిపారు.అపహరించుకు వెళ్లిన వివిధ కంపెనీలకు చెందిన 9 వాహనాలను స్వాధీన పోర్చుకున్నారు.6 బజాజ్ కంపెనీకి చెందిన పల్సర్ వాహనాలు 150 సిసి 3,220 సీసీ 1, పల్సర్ ఎన్ఎస్ 2,హెూండా కంపెనీకి చెందిన 2 డియో స్కూటీలు మరియు యమహా కంపెనీకి చెందిన ఎంప్టీ బైక్ లు అపహరించారని తెలిపారు.వాటి విలువ సుమారు రూ.6.65 లక్షల వెలు ఉండొచ్చునని పేర్కొన్నారు.ఈ కేసును చేదించడంలో కీలకంగా వ్యవహరించిన ఎస్సై వేటూరి బ్రహ్మనాయుడు, తన సిబ్బంది కానిస్టేబుల్ సురేష్,చిరంజీవి,శ్రీనివాసులు ను నాయుడుపేట సబ్ డివిజన్ డిస్పీ యం.చెంచుబాబు అభినందించారని సూళ్లూరుపేట సీఐ ఎం.మురళీకృష్ణ తెలిపారు.

# జిల్లా కలెక్టర్ ని కలిసిన జనసేన నాయకుడు యువరాజు స్వేరో



ఐరాల ,ఫిబ్రవరి 25 స్వర్ణ సాగరం

యువరాజు స్వేరో మాట్లాడుతూ ఎమ్మార్వో, ఎంపిడిఓ కార్యాలయాల్లోని సిబ్బంది అనేక సమస్యలతో మరియు అవసరమైన ధ్రువీకరణ పత్రాల కోసం వచ్చే అర్జిదారులతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని, అలాగే అర్జిదారులను రోజుల తరబడి తిప్పించుకుంటున్నారని, విఆర్ఏ లకు దాదాపుగా 7 నెలల నుంచి జీతాలు పెట్టకుండా వేధిస్తున్నారని అలా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ని కోరాను అని చెప్పారు. దీనిపైన కలెక్టర్ సానుకూలంగా స్పందించారని వెంటనే తగు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరీ ఐఏఎస్ ని ఆదేశించారు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో యువరాజు స్వేరో , అజిత్, శ్రీరాముల, హర్ష పాల్గొన్నారు.

# సింహ వాహనంపై వూరేగిన కామాక్షి సమేత మొగిళీశ్వరస్వామి

బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఫిబ్రవరి 25



చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలం మొగిలి గ్రామంలో వెలసిన శ్రీ స్వయంబు మొగిలీశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవములలో భాగంగా మూడవ రోజు కామాక్షి సమేత మొగిలీశ్వర స్వామి మంగళవారం రాత్రి సింహ వాహనం పై పురవీధులలో భక్తులకు దర్శనమిచ్చారు. కామాక్షి సమేత మొగిలీశ్వర స్వామి కి ఉభయదారులుగా ఉషోదయ హై స్కూల్ యాజమాన్యం వారిచే నిర్వహించడం జరిగినది. పరిసర గ్రామ ప్రజలకు భక్తులకు ద్వీప కాంతులతో కామాక్షి సమేత మొగిలీశ్వర స్వామిని దర్శించుకొని భక్తుల మ్రొక్కుబడులను తీర్చుకున్నారు.

తిరుపతి

చిత్తూరు నెల్లూరు అనంతపురం

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9440352036

# పూతలపట్టు విఆర్ఓ ధరణి కృష్ణ గుండెపోటుతో మృతి



స్వర్ణసాగరం, పూతలపట్టు ఫిబ్రవరి 25

పూతలపట్టు విఆర్ఓగా విధులు నిర్వహిస్తున్న ధరణి కృష్ణ (42) గుండెపోటుతో మృతి చెందాడు.పూర్తి వివరాలు పెనుమూరు మండలం పులికిల్లు చెందిన ధరణి కృష్ణ స్వగ్రామం నుండిమంగళవారం పూతలపట్టుకు డ్యూటీకి బయలుదేరాడు ఇంటి దగ్గర గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు పెనుమూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.విషయం తెలుసుకున్నపూతలపట్టు తాసిల్దార్ గుర్రప్ప డిప్యూటీ తహసిల్దార్లు కవిత. మహేశ్వరి.మునికృష్ణ రెవెన్యూ సిబ్బంది ధరణి కృష్ణకునివాళు లర్పించి కుటుంబాన్ని పరామర్శించారు.

# గుడి మల్ల నందుగల శ్రీ.పరాశరేశ్వరుని ఆలయము బందోబస్తు ఏర్పాట్లు ను పరిశీలించిన ఎస్ పీ వి.హర్షవర్ధన్ రాజు



స్వర్ణ సాగరం ఏర్పేడు :-

మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏర్పే డు మండలంలోని గుడి మల్లంలో వెలసిన శ్రీ పరశురామేశ్వరాలయంలో బుధవారం జరగనున్న మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో విచ్చేస్తారు. అందువల్ల ఆలయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు బందోబస్త్ ఏర్పాట్లును తిరుపతి జిల్లా ఎస్ పి హర్ష వర్ధన్ రాజు రేణిగుంట డి ఎస్ పీ శ్రీనివాస్ రావు, ఏర్పేడు సి ఐ జయచంద్రతో కలిసి మంగళవారం సాయంత్రం పరిశీలించారు. అలాగే దర్శన సమయంలో చేపట్టాల్సిన అంశాలుపై ఆలయ చైర్మన్ బత్తల గిరి నాయుడు, ఈఓ రామచంద్ర రెడ్డిలతో చర్చించారు. అనంతరం పోలీస్ సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది,పోలీసులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు విద్యాసామాగ్రిని అందజేసిన నలంద విద్యాసంస్థలు



వి.కోట స్వర్ణ సాగరం ఫిబ్రవరి 25:-

చిత్తూరు జిల్లా వి.కోట స్థానిక పరిధిలోని జిల్లా పరిషత్ బాలురు హై స్కూల్, మరియు జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్ నందు పేద విద్యార్థులకు విద్యకు ఉపయోగకరమైన విలువైన డాక్యుమెంట్ ఫైల్స్ రూపంలో సామాగ్రిని నలంద విద్యాసంస్థలు విద్యార్థులకు అందజేశారు. మండలంలోని గవర్నమెంట్ స్కూళ్లలో చదువుకుంటున్న మండలంలో మొదటి రెండు మూడు ర్యాంకుల స్థానాలలో వచ్చిన వారికి మా సంస్థల్లో ఉచిత విద్యను అందిస్తామని నలంద విద్యాసంస్థల అధినేత సుధాకర్ రెడ్డి తెలిపారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేపడతామని విద్యార్థుల కృషి సాధనకు తోడ్పడతామని తెలిపారు. జరగబోవు 10 వ తరగతి పరీక్షల్లో ప్రతి విద్యార్థిని, విద్యార్థులు మంచి ఉత్తీర్ణత శుభాశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ రామచంద్ర నాయుడు (రాము), తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఎయం రంగనాథ్ , జిల్లా పరిషత్ పాఠశాలల ప్రధానో పాధ్యాయులు, నలంద విద్యాసంస్థల అధ్యాపక బృందం తదితరులు మరియు పాల్గొన్నారు.

# బీసీ కార్పొరేషన్ రుణాలకు 27న ఇంటర్వ్యూలు

గుడిపాల స్వర్ణ సాగరం ఫిబ్రవరి 25

గుడిపాల బీసీ కార్పొరేషన్ రుణాలకు సంబంధించి ఈనెల 27న అర్హులను ఎంపిక చేయడం కోసం స్థానిక బ్యాంక్ మేనేజర్ తో కలిసి ఈనెల 27న ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శివరాజన్ ఒక ప్రకటనలో తెలిపారు మండలంలోని చిత్తపారా బండపల్లి బసవ పల్లి పాపసముద్రం ముత్తుకూరు పల్లి పసుమంద చీలపల్లి కొత్తపల్లి మొగరాలపల్లి గుడిపాల గ్రామపంచాయతీలకు ఈనెల 27న మధ్యాహ్నం రెండు గంటలకు ఎంపీడీవో కార్యాలయం నందు అదేవిధంగా ఏ ఎల్ పురం గొల్లపల్లి కృష్ణ జిమ్మాపురం చెరువు ముందరపల్లి కైదు గాను కండ్రిగ కుప్పిగానిపల్లి రామాపురం తిమ్మాయపల్లి పంచాయతీలను దరఖాస్తు చేసుకున్న వారికి197 రామాపురం సచివాలయం నందు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని దరఖాస్తు చేసుకున్న వారు కుల దృవీకరణ ఆదాయ ధ్రువీకరణ పత్రం ఆధార్ కార్డు మరియు దరఖాస్తు చేసుకున్న అప్లికేషన్ నకలను వెంట తీసుకురావాలని తెలిపారు

# స్వామివారి నిత్య అన్నదానానికి విరాళం



సూపర్డెంట్ వాసు కి విరాళం అందజేస్తున్న దాత

**కాణిపాకం ,ఫిబ్రవరి 25 స్వర్ణసాగరం**

స్వామివారి నిత్య అన్నదానానికి విరాళం. కానిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం నిత్య అన్నదానానికి విరాళం – 1,01,116 రూపాయలు, (చెక్కు) దాత – కె. నరసింహమూర్తి , విజయవాడ వాస్తవ్యులు, వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం అందజేసిన ఆలయ సూపర్డెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ రవి, తదితరులు ఉన్నారు.

# ప్రాథమిక విద్యపై మక్కువ పెంచాలి...

**పెళ్ళకూరు స్వర్ణసాగరం ఫిబ్రవరి 25.**



మూడు నుండి ఆరు ఏళ్లలోపు అంగన్ వాడి కేంద్రాలలో ఆటపాటలతో కూడిన బోధన ప్రతి విద్యార్థికి ప్రాథమిక విద్యపై మక్కువ పెంచేలా తర్ఫీదు ఇవ్వాలని ఐసిడిఎస్ సిడిపిఓ ఉమామహేశ్వరి పేర్కొన్నారు. మంగళవారం పెళ్లకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన చివరి రోజు శిక్షణా కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. బాలి దశలోని పిల్లలపై ఎలాంటి ఒత్తిడి లేకుండా కేవలం ఆటపాటల ద్వారా బోధించడం వల్ల చిన్నతనంలో బిడియం లేకుండా, ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా ప్రతి ఒక్కరూ చదువుపై ఆసక్తిని పెంపొందించుకుంటారని ఆమె సూచించారు. అందువల్ల అంగన్ వాడి వర్కర్లు అందరూ ఐదు రోజుల శిక్షణా కార్యక్రమంలో నేర్చుకున్న అంశాలను విద్యార్థులకు సరళమైన పద్ధతిలో నేర్పించాలన్నారు. అంతేకాకుండా చిన్నారులకు అంగన్వాడి కేంద్రాలలో అందించే పౌష్టికాహారం యొక్క విలువలను పిల్లల తల్లిదండ్రులకు అవగాహన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శంకరయ్య, సూపర్ వైజర్ సాయి లక్ష్మి, వివిధ ప్రాంతాల అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో ప్రక్కేలమ్మకు చలిపిండి పానకాల ఉత్సవం..



ఉబేకర్థగా వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు పోట్లూరు సుబ్రహ్మణ్యం, ఏఎంసీ మాజీ చైర్మన్ పొట్లూరు ప్రమీలమ్మ దంపతులు...

**కోవూరు, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 25:**

కోవూరు మండలంలోని గంగవరం గ్రామ దేవత శ్రీ పక్కేలమ్మ తల్లికి చలపిండి పానకాల మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు, తప్పెట్లు, బాణాసంచాతో కార్యక్రమాలు నిర్వహించారు. మహిళ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు పొట్లూరు సుబ్రమణ్యం, మాజీ ఏఎంసీ చైర్మన్ ప్రమీలమ్మ, కుటుంబ సభ్యులు ఉభయకర్తలుగా వ్యవహరించారు.

# పొలం పిలుస్తుంది లో వ్యవసాయ అధికారులు

**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 25**



మండలం లోని చిన్న చెరుకూరు ఇసుక పాలెం గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది నిర్వహించారు ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రైతులు విచక్షణారహితంగా క్రిమిసంహారక మందులను వాడ వద్దని అవగాహనతో వ్యవసాయ శాఖ సూచనలతో తగిన మోతాదులో వాడాలని సూచించారు ఈ పంట నమోదు చేసుకున్న ప్రతి రైతు కూడా ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని ప్రభుత్వ పథకాల ద్వారా రైతు లబ్ధి పొందాలంటే ఈ కేవైసీ తప్పనిసరి అని రైతులకు తెలిపారు రైతులందరూ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని వ్యవసాయ శాఖ పథకాలైన పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ వ్యవసాయ యాంత్రీకరణ మొదలగు పథకాల ద్వారా రైతు లబ్ధి పొందాలంటే రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని సూచించారు కనుక గ్రామములోని రైతులందరూ ఆర్ఎస్కే లలో గ్రామ వ్యవసాయ సహాయకులను కలిసి రిజిస్ట్రేషన్ త్వరితగతిన చేయించుకోవాలని తెలిపారు. వరి కోతలు సమీపిస్తున్నందువలన రైతులు దళారుల వద్ద ధాన్యము తక్కువ ధరకు అమ్ముకోవలసిన అవసరం లేదని పుట్టికి రూ19720 గ్రేడ్%ూ% ధాన్యానికి ప్రభుత్వ మద్దతు ధర కల్పించిందని రైతులకు తెలిపారు 17% తేమతో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు ఆర్ఎస్కే ల ద్వారా ధాన్యం కొనుగోలుకు అవకాశం ఉంది అని వ్యవసాయాధికారులు రైతులకు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ఏ రాజ్ కుమార్ వ్యవసాయాధికారి వీవీ శిరీష రాణి గ్రామ వ్యవసాయ సహాయకులు శివకుమార్ షర్మిల మరియు ప్రజా ప్రతినిధులు రైతులు పాల్గొన్నారు

# మైదానం ప్రాంత గిరిజనులకు రిజర్వేషన్ వసతులు కల్పించాలి

**గిరిజన సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ పొట్లూరి విజ్ఞప్తి**

**నెల్లూరు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 25**



మైదాన ప్రాంత గిరిజనులకు రిజర్వేషన్ వసతులు కల్పించాలనిమైదానం ప్రాంతాల గిరిజన సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ పొట్లూరు శ్రీనివాసులుఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి మైదానం ప్రాంత గిరిజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ పొట్లూరి శ్రీనివాసులు లేఖల ద్వారా విజ్ఞప్తి చేశారు

ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో 294 అసెంబ్లీ స్థానాలకు గాను 6 పర్సంట్ రిజర్వేషన్ ప్రకారం 18 అసెంబ్లీ స్థానాలుఎస్టీలకు కేటాయించారు,ఆ 18 స్థానాలు కూడా ఏజెన్సీ ప్రాంతా లైన అదిలాబాద్,వరంగల్,శ్రీకా కుళం,విజయనగరం, విశాఖపట్నం తూర్పు గోదావరి,పశ్చిమ గోదావరి జిల్లాలలో కేటాయించారు.ఎస్సీ లకు జిల్లా యూనిట్ గా తీసుకొని గిరిజనులకు రాష్ట్రాన్ని యూనిట్ గా తీసుకొని గిరిజనులకు అన్యాయం చేశారు.రాష్ట్ర విభజన తర్వాత 175 అసెంబ్లీ స్థానాలకు గానT ST లకు 6 పర్సంట్ రిజర్వేషన్ ప్రకారం 11 స్థానాలు గాను 7 అసెంబ్లీ స్థానాలు ఎస్టీ లకు కేటాయించారు మిగిలిన 4 అసెంబ్లీ స్థానాలు ఏమైనాయో తెలియదు.కేటాయించిన 7 స్థానాలు కూడా ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ఎస్టీ లకు కేటాయించారు.1962 సంవత్సరములో నెల్లూరు జిల్లా లోని కావలి,అనంతపురం జిల్లాలోని కదిరి, కృష్ణా జిల్లాలో జగ్గయ్యపేట స్థానాలు మైదానం ప్రాంతాల గిరిజనుల కు కేటాయించారు,ఆ తరువాత ఆ స్థానాల వూసే లేదు.ఏజెన్సీ ప్రాంతంలో 14 లక్షల మంది గిరిజనులు ,మైదానం ప్రాంతములో షుమారు 25 లక్షల మంది గిరిజనులు వున్నారు.ప్రభుత్వ లెక్కల ప్రకారం మొత్తం 26 లక్షల మంది గిరిజనులు వున్నారని చెబుతున్నారు.మైదానం ప్రాంతం లోనే అధిక సంఖ్యలో గిరిజనులు వున్నారు,కానీ వారికి సరియైన న్యాయం జరగడం లేదు.రిజర్వేషన్ స్థానాలు లేనందువలన మైదానం ప్రాంత గిరిజనులకు జరుగుతున్న అన్యాయాలపై ఇప్పటివరకు ఎవ్వరూ ఆలోచించడం లేదు.పోనీ జనరల్ స్థానాలలో పోటీ చేసే ఆర్థిక శక్తి మైదానం ప్రాంత గిరిజనులకు లేదు.మైదానం ప్రాంత గిరిజనుల సమస్యలపై మాట్లాడే అవకాశం శాసన సభలో,శాసన మండలిలో,లోక సభలో,రాజ్య సభలో కానీ లేకపోవడం గమనార్హం.

ప్రస్తుతం 5 శాసన మండలి స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి.మైదానం ప్రాంత గిరిజనులకు ఒక స్థానాన్ని కేటాయించి మీకున్న ప్రేమను నిరూపించుకొని మైదానం ప్రాంత గిరిజనుల కు న్యాయం చేయాలని మేము కోరుతున్నాము

# మోడల్ నిర్మాణంలో మహమ్మదాపురం హై స్కూల్

**. జిల్లా కలెక్టర్ ఆనంద్**

**పొదలకూరు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 25**



: మహ్మదాపురం హైస్కూల్‌ను మోడల్ స్కూల్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆనంద్ తెలిపారు. మంగళవారం పొదలకూరు మండలం మహ్మదాపురం గ్రామంలో దొడ్ల శేషారెడ్డి ఆధ్వర్యంలో కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్)లో భాగంగా నిర్మించిన దొడ్ల శంకరమ్మ హాస్టల్ బ్లాక్‌ను కలెక్టర్ సమక్షంలో ప్రభుత్వానికి అప్పగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్య, వైద్యరంగాల్లో దొడ్ల కుటుంబం సేవలను కొనియాడారు. జిల్లాలోనే ఒక ఆదర్శ పాఠశాలగా మార్చేందుకు అందరూ సహకరించాలన్నారు. హాస్టల్, పక్కనే వున్న జడ్పీ హైస్కూల్, ఎస్‌సి, బిసి వసతి గృహాలను ఒక మాస్టర్‌ప్లాన్ ప్రకారం అభివృద్ధి చేసి మోడల్‌స్కూల్‌గా తయారుచేసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఆధునాతన కంప్యూటర్ ల్యాబ్స్, విశాలమైన క్రీడా మైదానంలో వాలీబాల్, క్రికెట్, బాస్కెట్‌బాల్ కోర్టులు, మోడల్ కిచెన్ వంటి అత్యాధునిక వసతులను విద్యార్థులకు అందించాలనే లక్ష్యంతో ఒక ప్రణాళిక రూపొందిస్తున్నట్లు చెప్పారు. గ్రామంలో ఒక మంచి పాఠశాల ఏర్పాటు చేసేందుకు దాతలు, గ్రామస్థులు, ఉన్నత ఉద్యోగాలు, వ్యాపారాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులందరూ తమ వంతు ప్రయత్నంగా పాఠశాల అభివృద్ధికి ముందు కురావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వపరంగా కూడా అన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు. సుమారు 800 నుంచి వెయ్యిమంది విద్యార్థుల సంఖ్య ఉండేలా చూసుకోవాలని ఉపాధ్యాయులు, గ్రామస్థులకు సూచించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి విద్యార్థులందరికీ అనుకూలంగా వసతిగృహాలను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. రాబోయే రెండు, మూడేళ్లలోనే మహ్మదాపురం హైస్కూల్‌ను అత్యున్నత ప్రమాణాలతో మోడల్ స్కూల్‌గా తయారుచేస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ చెప్పారు. దొడ్ల డెయిరీ చైర్మన్ దొడ్ల శేషారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ఏదైనా చేయాలనే తపన వున్న కలెక్టర్ జిల్లాకు రావడం మన అదృష్టంగా చెప్పారు. తాను ఇప్పటివరకు సుమారు 10మంది వరకు కలెక్టర్లను చూశానని, వారందరి కంటే చిన్నవయస్కుడైనా కమిట్‌మెంటు వున్న కలెక్టర్ ఆనంద్ అని కొనియాడారు. దొడ్ల శంకరమ్మ పేరుతో హాస్టల్ భవనాన్ని నిర్మించి కలెక్టర్‌కు అప్పజెప్పడం చాలా సంతోషంగా వుందన్నారు. కలెక్టర్ సహాయ సహకారాలతో పాఠశాల అభివృద్ధికి మరింత కృషి చేస్తామన్నారు.తొలుత పాఠశాలకు విచ్చేసిన కలెక్టర్‌కు దొడ్ల కుటుంబసభ్యులు, స్థానికులు ఘనస్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ హాస్టల్ గదులను, పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ బిల్డింగ్ నిర్మాణదాతలు, దొడ్ల డెయిరీ చైర్మన్ దొడ్ల శేషారెడ్డి, దొడ్ల డెయిరీ ఎండి దొడ్ల సునీల్‌రెడ్డి, దొడ్ల సుబ్బారెడ్డి, జిల్లా బీసీ, ఎస్‌సి సంక్షేమ శాఖ అధికారులు వెంకటలక్ష్మమ్మ, శోభారాణి, గోపాల్‌రెడ్డి, స్థానిక గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు

# సూపర్ సిక్స్ హామీలు అమలు చేయాలి.డీసీసీ ప్రెసిడెంట్ పోటుగారి భాస్కర్



**చిత్తూరు, స్వర్ణసాగరం, ఫిబ్రవరి 25**

కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని చిత్తూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోటుగారి భాస్కర్ డిమాండ్ చేశారు. చిత్తూరు జిల్లా కలెక్టరేట్ ముందు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో థాలి –బజావో అనే కార్యక్రమాన్ని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పోటుగారి భాస్కర్ఆధ్వర్యంలోనిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఓటమి నాయకులు ఎన్నికల్లో గెలవడం కోసం అలవికాని హామీలను ఇచ్చి,ప్రజలను మెప్పించి, అధికారం చేజిక్కించుకొని, ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించి ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు ద్రోహం చేస్తున్నారని అన్నారు. 9 నెలలు గడుస్తున్నా మాటల మాంత్రికుల్లా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వ్యవహరిస్తున్నారని పోటుగారి భాస్కర్ దుయ్యబట్టారు.. ఈ కార్యక్రమంలో ఏపీ సి సి మాజీ కార్యదర్శి పరదేశి, ఓబీసీ నాయకులు బండ్ల సుబ్బరాయు,ఓబీసీ సెల్ జిల్లా నాయకులు దొరస్వామి, వెదురుకుప్పం మండల కాంగ్రెస్ అధ్యక్షులు కందుకూరు హుమేష్, ఎస్సీ సెల్ నాయకులు భాగ్యరాజు, మహిళ నాయకురాలు కుమారి రెడ్డి, బిసి నాయకులు చంద్రబాబు

# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం-డాక్టర్ మర్ధాల రవిబాబు

**రేణిగుంట స్వర్ణ సాగరం ఫిబ్రవరి 25**



రేణిగుంట మండలం గురవరాజు పల్లి గిరిజన కాలనీ నందు ఆకాంక్ష స్వచ్ఛంద సేవా సంస్థ మరియు తిరుపతి శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలోని మానవ హక్కులు మరియు సామాజిక అభివృద్ధి విభాగం సంయుక్త ఆధ్వర్యంలో బాల్య వివాహాల పైన అవగాహన సదస్సు మరియు ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు విద్యార్థులను ఉద్దేశించి ఆకాంక్ష స్వచ్ఛంద సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మర్ధాల రవిబాబు మాట్లాడుతూ పుస్తకాలు మోసే వయసులో పుస్తెల భారం మోపకూడదని బాలికల కనీస వివాహ వయస్సు 18 సం. బాలుర కనీస వివాహ వయస్సు 21 సంవత్సరాలు నిండకుండా వివాహం చేయడం చట్టరీత్యా నేరమని దీన్ని అతిక్రమించి బాల్యవాహాలు జరిపినా ప్రోత్సహించినా 2 సంవత్సరాలు జైలు శిక్ష ఒక లక్ష రూపాయలు జరిమానా విధిస్తారని తెలిపారు. ముఖ్యంగా బాల్యవివాహాలు చేయడం చిన్న వయసులోనే గర్భం దాల్చడం వల్ల మాత శిశు మరణాలు రక్తహీనతతో బాధపడుతున్నారని తెలిపారు. అనంతరం వీధులలో ర్యాలీ నిర్వహించి బాల్య వివాహాలు జరిపించబోమని గ్రామస్తుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షురాలు రాణి, ఈసీ మెంబర్ డాక్టర్ డి కోదండరామిరెడ్డి, పోలీసు రామ్మూర్తి, లాయర్ పుష్ప విద్యార్థిని విద్యార్థులు మహిళలు వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కార్యకర్తలకు ముగిసిన శిక్షణ కార్యక్రమాలు



జ్ఞాన జ్యోతి కార్యక్రమం అంగన్వాడీ కార్యకర్తలకు ఎంతో ఉపయోగం

ఎంఈఓ లు శైలజ, చంద్రశేఖర్

**స్వర్ణ సాగరం ఓజిలి ఫిబ్రవరి 25:**

అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారుల కు విద్యాభ్యాసం పూర్తికాగానే ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేలా అంగన్వాడీ కార్యకర్తలకు జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు ఎంఈఓ లు శైలజ, చంద్రశేఖర్ లు తెలిపారు. జిల్లా సమగ్ర శిక్షా అధికారులు ఆదేశాల ప్రకారం మండలంలో వున్న అంగన్వాడీ కార్యకర్తలకు ప్రాథమిక అక్షరాస్యత మరియు సంఖ్యా శాస్త్రంపై ఓజిలి ఉన్నత పాఠశాలలో ఫిబ్రవరి 18 నుండి 25 వ తేదీ వరకు ఆరు రోజుల పాటు జ్ఞాన జ్యోతి కార్యక్రమం పై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమానికి ఎంఈఓ లు శైలజ, చంద్రశేఖర్ లు అంగన్వాడీ కార్యకర్తలకు సూచనలు సలహాలు అందజేయడం జరిగింది. చిన్నారులకు సులభ పద్ధతిలో అర్థమయ్యేలా ఆట, పాటలతో విద్యాబోధన చేయాలన్నారు. ఈ జ్ఞాన జ్యోతి కార్యక్రమం అంగన్వాడీ కార్యకర్తలకు ఎంతో ఉపయోగపడుతుందని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం మంజుల, సిడిపిఓ ఉమామహేశ్వరి, డీఆర్ పి లు సుజనమ్మ, మహాబూబి, % శ్రీనివాసులు రెడ్డి, పీ వెంకటరమణయ్య, ఓజిలి అంగన్వాడీ వర్కర్స్ పాల్గొన్నారు.

# హంస-చిలుక వాహనాలపై భక్తులకు అభయం

**స్వర్ణసాగరం, శ్రీకాళహస్తి:**



శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా 5వ రోజైన మంగళవారం ఉదయం గంగాభవానీ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి హంస వాహనం పైనా... జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారు చిలుక వాహనం పైనా పురవీధుల్లో విహరిస్తూ భక్తులకు అభయమిచ్చారు. ఆలయం వెలుపల నుంచి మంగళ వాయిద్యాలు, కోలాటాలు, పందరి భజనలు, శక్తి అమ్మవార్ల వేష ధారణలతో భక్త బృందాలు వాహన సేవల ముందు నిర్వహించిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. మొదట అలంకార మండపంలో స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు విశేషంగా అలంకరణ చేశారు. ఆలయ పురోహితులు పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను పురవిహారానికి తీసుకువచ్చారు. వినాయకస్వామి, శ్రీవల్లీ, దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి, చండికేశ్వరుడు, భక్తకన్నప్ప స్వామి, అమ్మవార్లను అనుసరించారు. పురవీధుల్లో ఊరేగుతున్న పంచమూర్తులను పలువురు భక్తులు దర్శించుకున్నారు. కర్పూర హారతులు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ వేడుకల్లో ఆలయ కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి, సేవా కమిటీ సభ్యులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# గవర్నర్ ప్రసంగాన్ని అడ్డుకుని ప్రజల్లో అపోహలు కలిగించాలని వైసీపి ఉద్దేశపూర్వకంగా చేసిన కుట్ర మాత్రమే

**వైసీపీ విధ్వంస పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం**
**ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ప్రజల్లో భయాందోళనలు రేపింది, కూటమి ప్రభుత్వం భూమి యజమానులకు భద్రత కల్పించింది**
**భూమి సమస్యల పరిష్కారానికి దేశంలోనే తొలిసారి రెవెన్యూ సదస్సులు నిర్వహించింది కూటమి ప్రభుత్వమే**
**రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన వైసీపీ, ఆర్థిక స్థిరత్వాన్ని తెచ్చినది కూటమి ప్రభుత్వం**
**వైసీపి అవినీతికి నాడు - నేడు మారుపేరు, కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పేరుతో విద్యా సంస్కరణలు తెస్తుంది**
**గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలియజేసిన పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్**



ఐరాల, ఫిబ్రవరి 25 స్వర్ణ సాగరం

గవర్నర్ ప్రసంగాన్ని అడ్డుకోవడం ప్రజల్లో అపోహలు కలిగించే ప్రయత్నాలు మాత్రమే అని, వైసీపి విధ్వంసం పాలన నుండి రాష్ట్రాన్ని కాపాడటమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో తన గళాన్ని వినిపించారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాల్లో రెండవ రోజు పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ తన గళాన్ని వినిపించారు. గడచిన ఐదేళ్ల వైసీపీ పాలనలో చోటుచేసుకున్న విధ్వంసం నుంచి రాష్ట్రం ముందుకు సాగుతున్న తరుణంలో, కూటమి ప్రభుత్వం ఎనిమిది నెలల కాలంలో సాధించిన విజయాలను గవర్నర్ ప్రసంగంలో ప్రస్తావించడం గర్వకారణంగా ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ప్రజల్లో భయాందోళనలకు దారి తీసిందని, భూమి యజమానులు తమ ఆస్తుల భద్రత కోసం నిరంతరం భయంతో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన తెలిపారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ చట్టాన్ని రద్దు చేసి, భూ యజమానులకు భద్రత కల్పించిందని ఆయన స్పష్టం చేశారు. భూమి సమస్యలు పరిష్కారానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తోందని, 2024 డిసెంబర్ 6 నుంచి 2025 జనవరి 8 వరకు దేశంలో ఎక్కడా లేని విధంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించడం ఇదే మొదటిసారి అని ఆయన తెలిపారు. ఈ సదస్సుల ద్వారా 17,400 గ్రామాల్లో ప్రజల భూసంబంధ సమస్యలను పరిష్కరించేలా చర్యలు చేపట్టారని చెప్పారు. గత ప్రభుత్వం అప్పుల ఊబిలో రాష్ట్రాన్ని ముంచిందని, దాదాపు రూ. 1,40,000 కోట్ల మేర బకాయిలు మిగిల్చిందని ఆయన ఆరోపించారు. అయితే కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే విధంగా ఆర్థిక విధానాలను రూపొందించిందని, పెన్షన్ పెంపు, వికలాంగులకు సాయం, గ్యాస్ కనెక్షన్లు వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు వివరించారు. పేదవాడు ఆకలితో ఉండకూడదనే లక్ష్యంతో 203 అన్నా క్యాంటీన్లను తిరిగి ప్రారంభించామని, దీపం–2 పథకం కింద 90 లక్షల కుటుంబాలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఇచ్చామని వివరించారు. రాబోయే ఉగాదికి ఉచిత బస్సు సౌకర్యాన్ని కూడా అందించనున్నట్లు తన సమావేశాల్లో నిర్ణయం తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. గత ఐదేళ్ల వైసీపీ పాలన విద్యా వ్యవస్థను అస్తవ్యస్తం చేసిందని, నాడు–నేడు పథకం కేవలం అవినీతి మార్గంగా మారిందని విమర్శించారు. అయితే కూటమి ప్రభుత్వం నూతన విధానాలతో విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటోందని, 117 జీవో వల్ల విద్యా రంగం నాశనమైనప్పటికీ, దాన్ని సవరించి భవిష్యత్ తరాలకు ఉపయుక్తంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం ఇళ్ల నిర్మాణంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, ప్రజలకు హక్కుగా ఉండే ఇళ్లను రాజకీయ ప్రయోజనాల కోసం అడ్డుకున్నదని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఈ ఇళ్ల పంపిణీకి శ్రీకారం చుట్టిందని, గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు భూమి పంపిణీకి చర్యలు తీసుకుంటోందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని గవర్నర్ ప్రసంగం ద్వారా స్పష్టమైందని మురళీమోహన్ గారు అన్నారు. అసెంబ్లీలో అరుపులు, కేకలు పెట్టి గవర్నర్ ప్రసంగాన్ని అడ్డుకోవడం దురదృష్టకరమని, ప్రజల్లో అపోహలు కలిగించే ప్రయత్నాలు విఫలమవుతాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తోందని, రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు అమలులోకి రానున్నాయని స్పష్టం చేశారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రైవేట్ విద్యా సంస్థలతో ఆర్టిఏ ప్రత్యేక సమావేశం



స్వర్ణ సాగరం సూళ్లూరుపేట ఫిబ్రవరి 25 :

సూళ్లూరుపేట తదితర ప్రాంతాలలో ఉన్న ప్రైవేటు పాఠశాలల స్కూల్ యాజమాన్యాలకు సూళ్లూరుపేట ఆర్టిఏ ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఇందులో భాగంగా స్కూల్ యజమానులకు డ్రైవర్ల నియామకం మరియు పూల్ వాహనాల ఫిట్నెస్ పై అవగాహన కల్పించారు.మంగళవారం ఆర్టిఏ కార్యాలయంలో ప్రైవేట్ పాఠశాల యజమానులకు మరియు డ్రైవర్లకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు.స్కూల్ బస్సులు నిత్యం ఫిట్నెస్ ఉండాలి,సీటింగ్ కెపాసిటీ మించి విద్యార్థిని విద్యార్థులను స్కూల్ బస్సులో తరలించరాదు, అతివేగం,రాష్ డ్రైవింగ్ మరియు నిబంధనలు ఉల్లంఘిస్తే స్కూల్ యజమానులు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.ఇటీవల స్కూల్ బస్సులు ప్రమాదాలకు గురవడం పై పాఠశాల యజమానులకు సూచనలు జారీ పాఠశాల యజమానులు డ్రైవర్ల నియామకంపై ప్రత్యేక దృష్టి సారించి అనుభవ గల డ్రైవర్లను మరియు లైసెన్స్ కలిగిన డ్రైవర్లను నియమించుకోవాలి లైసెన్స్ లేదా ఎఫ్సీ సమయం గడిచి వాహనం నడిపితే రూ.10 వెలు జరిమానా మరియు పాఠశాల యజమాని మరియు డ్రైవర్ పై మోటార్ వెహికల్ నిబంధనలు మేరా చట్టపరమైన చర్యలు తప్పవని,సూళ్లూరుపేట ఆర్టిఏ అనిల్ కుమార్ పాఠశాల యజమానులకు తెలిపారు.

# స్వామి త్యాగరాజ ఆరోధోత్సవాలు నిర్వహించిన ఇండియన్ ఫైన్ ఆర్ట్స్ సొసైటీ

**సామూహిక పంచరత్న కృతుల ఆలాపన**
**స్వామి త్యాగరాజ స్వామీజీ కళాకారుల అర్పించిన నివాళికి పరవశించిన అభిమానులు**

కాణిపాకం, ఫిబ్రవరి 25 స్వర్ణ సాగరం



సాంప్రదాయ లలిత కళల వారసత్వానికి ప్రతీకగా నిలుస్తున్న ఇండియన్ ఫైన్ ఆర్ట్స్ సొసైటీ (ఐ ఎఫ్ ఏఎస్) చెన్నైలో అతి పురాతన సభగా గుర్తింపు పొంది లలిత కళలను ప్రజల్లోనూ యువకుల్లోనూ ప్రత్యేక సంప్రదాయ సంగీతాన్ని ప్రోత్సహిస్తూ వార్షిక త్యాగరాజ ఆరాధోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సంగీత విద్వాంసులు పాల్గొని త్యాగరాజ స్వామి విరిచిత పంచరత్న కృతులను ఆలపించారు. కర్ణాటక సంగీత మూర్తులతో త్యాగరాజ స్వామితో పాటు ముత్తుస్వామి దీక్షితార్ శ్యామ శాస్త్రిలు ఉన్నారు. తమిళనాడు తంజావూర్ జిల్లాలోనీ తిరువయ్యలో ప్రతి సంవత్సరం ఆయనను స్మరిస్తూ పంచరత్న కృతులను ఆరాధించడం పరిపాటి అదే సమయంలో దేశంతో పాటు ప్రపంచంలోని అన్ని నగరాల్లో పంచరత్న కృతులను ఆలాపించడం జరుగుతుంది. ఇండియన్ ఫైన్ ఆర్ట్స్ సొసైటీ సంప్రదాయ కర్ణాటక సంగీతాన్ని యువతకు ఆసక్తి పెంపొందించేలా చేస్తూ త్యాగరాజ ఆరాధోత్సవాలను ఈ ఏడాది ఎత్తి రాజా కళ్యాణ మండపంలో నిర్వహించి సంగీత లలిత కళ ఉత్సవాన్ని జరిపింది. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో పేరుపొందిన కర్ణాటక సంగీత విద్వాంసులు పలువురు ఏకమై పంచరత్న కృతులను ఆలపించారు. గాత్ర విధ్వంసులతో పాటు వయోలిన్, మృదంగం, ఘట్టం, మోర్సింగ్, కంజీర విధ్వంసులు 70 మందికి పైగా పాల్గొని పంచరత్న కృతులను ఆలపించారు. వారిలో ప్రఖ్యాత విద్వాన్సులైన శ్రీయుతులు శ్రీముషీమ్ ఏ రాజారావు, నర్మదా, భూషిని కళ్యాణ రామన్, అయ్యర్ సిస్టర్స్, మధువంతి బద్రి, స్వాతి శ్రీ, గీతా రాజా, కలకత్తా, శంకర్, శ్రీ రంజిని కౌశిక్, పిఎస్ ఆముదు, తిరుచ్చి, కే .మురళి, తిరువిడైమర దూర్ ఎస్. రాధాకృష్ణన్, కరూర్ కృష్ణమూర్తి తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో ముందుగా త్యాగరాజ స్వామి చిత్రపటానికి హారతి ఇచ్చి ప్రార్థనలతో ప్రారంభం కాగా కళాకారులు పంచరత్న కృతులను సమ్మోహనంగా ఆలపించి ఘనంగా నివాళులర్పించారు. ఇందులో యువ కళాకారులు భావోద్యాలకు కాగా, సంగీత అభిమానులు ఉత్సాహంగా సంగీతాలపనకు మైమరిచారు, వారిలో సంగీత రసికులతో పాటు, బాల కళాకారులు తల్లిదండ్రులు, సాధారణ ప్రజలు, ఇండియన్ ఫైన్ ఆర్ట్స్ సొసైటీ కార్యవర్గ సభ్యులు ఉన్నారు. శ్రీయుతులు అధ్యక్షులు రామచంద్రన్, కార్యదర్శి డాక్టర్ ఆర్. రాధాకృష్ణన్ తదితరులు ఉన్నారు.

# ఆదర్శ ప్రభుత్వ పాఠశాల జూనియర్ కళాశాలకు కమనపల్లి నందు ప్రవేశం కొరకు దరఖాస్తు ఆహ్వానం

స్వర్ణ సాగరం బైరెడ్డిపల్లి ఫిబ్రవరి 25:–

చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లి మండలంలోని కమ్మనపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న మోడల్ స్కూల్ నందు ఆరవ తరగతి ప్రవేశం కొరకు దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు స్థానిక ప్రిన్సిపాల్ అనిత తెలిపారు దరఖాస్తు చేయువారు 2025 ఇరవై వేల సం,లో ఆరో తరగతి లో ప్రవేశానికి విద్యాశాఖ వారు అనుమతించారు కనుక ఇప్పటినుండి 31 మార్చ్ 2025 వరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాము ఎస్సీ ఎస్టీ పీహెచ్. కులానికి చెందినవారు 75 రూ, ఓసి, బిసి ఈడబ్ల్యూఎస్ కులానికి చెందినవారు ఒక విద్యార్థికి 150 రూపాయలు ఫీజు ఉంటుందని తెలిపారు ఆసక్తిగల విద్యార్థులు తల్లిదండ్రులు https://apms.apcfss.in లేదా https://cse.ap.gov.in వెబ్ సైట్ లో gate way ద్వారా దరఖాస్తు రుసుము చెల్లించి దాని ద్వారా వచ్చిన జనరల్ నెంబర్ ఉపయోగించి దరఖాస్తు చేయవలెను.ప్రవేశం : ప్రవేశ పరీక్ష ఆధారంగా మరియు రిజర్వేషన్ రూల్స్ ప్రకారము ఇవ్వబడునువివరములకు 8247273848 నంబర్ కు కాల్ చేయండి అని పాఠశాల ప్రిన్సిపాల్ అనిత మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు

# పాఠశాల సంసిద్ధత మేళా, విజ్ఞాన జ్యోతి ఆరు రోజులు ట్రైనింగ్ పూర్తి



స్వర్ణ సాగరం బైరెడ్డిపల్లి ఫిబ్రవరి 25:–

కోర్స్ డైరెక్టర్ ఎంఈఓ సుబ్రమణ్యం అధ్యక్షతన 6రోజులులు ట్రైనింగ్ ముగింపు సందర్భంగా ముఖ్య అతిథులుగా ఎంపీడీవో రాజేంద్ర బాలాజీ ఐసిడిఎస్ సిడిపిఓ అరుణశ్రీ అంగన్వాడి సిబ్బందికి ట్రైనింగ్ పూర్తయినట్లు సర్టిఫికెట్లను మండలంలోని 73 మంది అంగన్వాడి టీచర్లకు సర్టిఫికెట్లు అందించారు ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీడీవో రాజేంద్ర బాలాజీ అంగన్వాడీ టీచర్లను ఉద్దేశించి మాట్లాడుతూమీకు ఆరు రోజులు ట్రైనింగ్ పూర్తయింది కదా ఈ రోజుకు దీనివల్ల ఉపయోగాలు ఏంటి అని అంగన్వాడి టీచర్లను అడగగా వారు మాట్లాడుతూ గతంలో ఇలాంటి ట్రైనింగ్ ఎప్పుడు మాకు ఇవ్వలేదని పి పి 1 పి పి 2 పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల్లో అడుగుపెట్టిన రోజు నుండి పిల్లల విధానంలో బొమ్మల చూపుతూ చదువు నేర్పించే ప్రక్రియ జ్ఞానం వారి నడవధిక పెద్దలు చెప్పిన విధంగా మొక్కై వంగనిది మానై వంగునా అనే పదం పాటిస్తూ పిల్లలను ఉన్నత స్థాయికి అది గల విద్యాభ్యాసం అందించే విధానాన్ని ఈ ఆరు రోజులు ట్రైనింగ్ లో ట్రైనర్ల ద్వారా క్షుణ్ణంగా తెలుసుకున్నాము దీన్ని మా పాఠశాలలో ప్రతిరోజు పిల్లలకు బోధించి వారిని ముందుకు నడిపించే కోణంలో కొనసాగుతామని అంగన్వాడి టీచర్ తెలియజేశారు అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ మీ ట్రైనింగ్ వల్ల ప్రైవేట్ పాఠశాలకు విద్యార్థులు వెళ్లకుండా ప్రైవేటు విద్య ఎలా బోధిస్తారో దానికంటే ఎక్కువగా పిల్లలతో తల్లిదండ్రుల వలే ములుచుకుంటూ వారికి దగ్గరగా ఉండి కోప్పడకుండా వారికి విద్యను అభ్యసిస్తారని వారిని ఆదేశించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎంపీడీవో రాజేంద్ర బాలాజీ ఎంఈఓ సుబ్రమణ్యం సిడిపిఓ అరుణ శ్రీ.కె.ఆర్.పి శశికుమార్ డి. డి ఆర్ పి లు ఐదు మంది మరియు ట్రైనింగ్ మాస్టర్. సూపర్వైజర్లు అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు

# పట్టభద్రుల మరియు టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్టమైన బందోబస్తు

**జిల్లా ఎస్పీ సింధు శర్మ**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 25 : పట్టభద్రులు మరియు టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్ట మైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని,జిల్లా అధికారుల సమన్వయంతో కలిసి ఎన్నికలు నిర్వహిస్తున్నామని, 163, BNSS, ఆక్ట్,144 సెక్షన్, అమలులో ఉన్నదని, ఓటరు కానీవారు పోలింగ్ కేంద్రం వద్దకు అనుమతి లేదని, పోలింగ్ కేంద్రం వద్ద 100 మీటర్ల, 200 మీటర్ల పరిధిలో ఆంక్షలు ఉంటాయని జిల్లా ఎస్పీ సింధుశర్మ సోమవారం వెల్లడించారు.ఈ నెల 27న జరుగు పట్టభద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీమతి సింధుశర్మ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ మరియు టీచర్స్ ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలు 54, లొకేషన్లు 27 పోలింగ్ జరుగుతుందనీ తెలిపారు.ఆయుధ పహారాలో పోలింగ్ సామాగ్రిని తరలించడం జరుగుతుందన్నారు. 8 రూట్స్ లలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటారని. 08 స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్, 8 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్ ఏర్పాటు చేశాం అన్నారు. పోలింగ్ బూత్ ల వద్ద స్టాటిస్టికల్ సిబ్బంది ఉంటారు. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి డిఎస్పిలు 04 , సిఐలు 80, ఎస్ఐలు33, ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుళ్లు 58, కానిస్టేబుళ్లు174, హోమ్ గార్డ్స్35 మొత్తం పోలీస్ అధికారులు సిబ్బంది 312 మంది అధికారులు సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు, మరియు సిఐలు సర్కిల్ పరిధిలో డిఎస్పిలు డివిజన్ పరిధిలో బందోబస్తు పర్యవేక్షణ చేస్తారని ఎస్పి తెలిపారు. సిసి కెమెరాలతో పర్యవేక్షణ ఉంటుందని, అన్నారు. పౌరులు, ఓటర్లు నియమ నిబంధనలు పాటించాలని, ఎస్పి కోరారు. క్యూ లైనులో నిల్చొని ఓటు వెయ్యాలి. ఎన్నికల సిబ్బందికి ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు. ఎవరూ తగాదాలు పెట్టుకోవద్దని, బయట ప్రచారం చేయవద్దని, సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ పరికరాలు పోలింగ్ బూత్ లోకి అనుమతి లేదని గ్రహించాలన్నారు. 163 BNSS, సెక్షన్, 144సెక్షన్ అమలులో ఉన్నదని, పోలింగ్ బూత్ వద్ద 100 మీటర్ల, 200 మీటర్ల పరిధిలో ఎన్నికల నియమావళి ప్రకారం ఆంక్షలు ఉంటాయని అన్నారు. ప్రతిఒక్కరూ బాధ్యతగా ఓటు వెయ్యాలి అన్నారు.పట్టభద్రులు, టీచర్లు పోలీసుల సలహాలు సూచనలు పాటించి ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి సహకరించాలని సూచించారు.

# కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్తిని భారీ మెజారిటీతో గెలిపించాలి



కోటగిరి ఫిబ్రవరి 25( : కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి.నరేందర్ రెడ్డిని భారీ మేజరిటీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోటగిరి మాజి సర్పంచి.పత్తి లక్ష్మణ్ అన్నారు.మంగళవారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ముగింపు సందర్భంగా పట్టబద్రుల ఇంటిట తిరిగి ఓటర్లను మీ అమూల్యమైన ఓటును కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ని వేసి గెలిపించాలని కోరారు.కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో పట్టబద్రుల సమస్యలపై ప్రతేక దృష్టి సరిస్తుందని అన్నారు.కార్యక్రమంలో కోటగిరి ప్రాథమిక సహకార సంఘం.అధ్యక్షులు.కూచి సిద్దు,నాయకులు. జానకీరామ్ ,రాములు,పాల్గొన్నారు.

# కొనసాగుతున్న సబ్సిడీ రుణాల దరఖాస్తుల పరిశీలన

తిరుపతి, ఫిబ్రవరి 25 , : వివిధ కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలు పొందేందుకు వేసిన దరఖాస్తుల పరిశీలన కొనసాగుతున్నదని డిప్యూటీ కమిషనర్ అమరయ్య తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలోని బి.సి., కాపు, క్షత్రియ, రెడ్డి, కమ్మ కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలకు పలువురు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. వీరందరి దరఖాస్తులను రెండు రోజులుగా స్థానిక కచ్చపి ఆడిటోరియం నందు వివిధ బ్యాంకుల ప్రతినిధులచే పరిశీలన చేస్తున్నామని తెలిపారు. 26 వ తేదీ మహాశివరాత్రి సందర్భంగా సెలవు ఉంటుందని, 27 వ తేదీ తిరిగి ఈ దరఖాస్తుల పరిశీలన జరుగుతుందని తెలిపారు. దరఖాస్తు దారులు రేషన్ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్, పాన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం తమ వెంట తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్.డి.ఎం. విశ్వనాథ రెడ్డి, మెప్మా సూపరింటెండెంట్ గాలి సుధాకర్, సి.ఎం.ఎం లు కృష్ణవేణి, సి.ఎం.ఎం సోమకుమార్, బ్యాంకుల ప్రతినిధులు తదితర పాల్గొన్నారు.

# మడకశిర మరియు కదిరి ప్రాంతాలలో సౌర నైపుణ్య శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

## జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

మడకశిర స్వర్ణ సాగరం ఫిబ్రవరి 25

మడకశిర మరియు కదిరి ప్రాంతాలలో సౌర నైపుణ్య శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి అని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోనే మినీ కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో డిస్టిక్ స్కిల్ కమిటీ మీటింగ్ మరియు 2025 –2026 సంవత్సరానికి సంబంధించి డిస్ట్రిక్ట్ స్కిల్ డెవలప్మెంట్ ప్లాన్ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యువతకు ఉపాధి కల్పించే దిశగా జిల్లా నైపుణ్యాభివృద్ధి సంకల్ప ఫండ్స్,ప్రణాళికను రూపొందించాలని జిల్లా కలెక్టర్ నైపుణ్య అభివృద్ధి కమిటీ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. కంపెనీ అవసరాలకు అనుగుణంగా యువ నిపుణులను గుర్తించాలి. ఆసక్తి ఉన్న ఇంటి నుండి పని చేసే నిపుణుల కోసం జిఓఏపీ సర్వేలో డాట్ చేయవచ్చు. ఇంటి నుండి పని చేయడానికి మహిళా నిపుణులను గుర్తించడానికి కార్యక్రమాలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిరుద్యోగ యువతకు నైపుణ్య కేంద్రాల ద్వారా విరివిగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి వారికి ఉపాధి పొందే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.బెల్ కంపెనీ అవసరాలకు అనుగుణంగా శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించాలని,మడకశిర ప్రాంతంలోని నైపుణ్య అభివృద్ధి అధికారికి ఆదేశించారు. జిల్లాలో డిమాండ్ ఉన్న కోర్సులు గుర్తించాలని అందుకు తగిన విధంగా కార్యాచరణ ప్రణాళికలు అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్తో జతకట్టడానికి మరియు కంపెనీల అవసరాలకు అనుగుణంగా యువ నిపుణులకు అవసరమైన శిక్షణను అందించడానికి పరిశ్రమలతో చర్చించాలని ఏపీఐఐసి జోనల్ మేనేజర్ ను ఆదేశించారు. జిల్లాలో పదవ తరగతి , ఇంటర్మీడియట్,డిగ్రీ,డిప్లొమా, ఇంజనీరింగ్ కోర్సులు చేసిన వారిని గుర్తించి వారికి అవసరమైన నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. అంతకు మునుపు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి హరికృష్ణ జిల్లాలో నిర్వహిస్తున్నటువంటి నైపుణ్య కార్యక్రమాల గురించి పిపిటి ప్రెసెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ కి వివరించారు. జిల్లాలో నిర్వహిస్తున్న స్కిల్ హబ్స్ ద్వారా జరిగే కార్యక్రమాలు, స్కిల్ కాలేజీ ద్వారా యువతకు ఇస్తున్న శిక్షణలు, సంకల్ప్ ప్రోగ్రాము ద్వారా నిర్వహించే శిక్షణల గురించి క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ ఇండస్ట్రీస్, నాగరాజు లీడ్ బ్యాంకు మేనేజర్ , రమణ కుమార్ డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ కళ్యాణి , సీడాప్ జేడీఎం సూర్య నారాయణ , డిఆర్డిఏ పిడి నరసయ్య, తదితర కమిటీ సభ్యులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సిబ్బంది పాల్గొన్నారు.



# మహా శివరాత్రి పర్వదినం దృష్ట్యా పటిష్ట భద్రత ఏర్పాట్లు ఎస్పీ ఏ.ఆర్. దామోదర్

**భక్తులకు, ప్రజలకు భద్రత ట్రాఫిక్ సమస్యలు కలగకుండా తగినంత సిబ్బందితో బందోబస్తు**

**ఉత్సవాల సమయంలో దొంగతనాలు, అసాంఘీక కార్యకలాపాలు జరగకుండా ప్రత్యేక నిఘా**

ఒంగోలు స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 25:



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రముఖ దేవాలయాలు, శైవక్షేత్రాలు వద్ద నిర్వహించే తిరునాళ్ళు, రథోత్సవాలు, ఘాట్లు మరియు తీర ప్రాంతాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలియచేసారు. ప్రముఖ శివాలయాలకు దర్శనానికి, తిరునాళ్ళకు అధిక సంఖ్యలో విచ్చేసే భక్తులకు, ప్రజలకు ఎటువంటి భద్రత మరియు ట్రాఫిక్ సమస్యలు కలగకుండా తగినంత సిబ్బందితో బందోబస్తు నిర్వహించాలని, భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శనం చేసుకునే వీలుగా ఆలయ ప్రవేశ మార్గాలు, క్యూ లైన్లు, ఎంట్రీ ఎగ్జిట్ గేట్ల వద్ద తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలని, క్యూ లైన్లు వద్ద తొక్కిసలాట జరగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ క్రమబద్దీకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వాహనాల పార్కింగ్ కు అవసరమైన ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు. శివాలయాలు, ఘాట్లు, తీర ప్రాంతాల వద్ద భక్తులకు ఎలా%శీ%టి అసౌకర్యం కలుగకుండా పోలీస్ అధికారులు మరియు సిబ్బందితో పటిష్టమైన బందోబస్త్ ఏర్పాటు చేసుకోవాలని, భక్తు లకు ఇబ్బందులు కల గ^కుండా అవస^రమైన మేరకు ఫ్లెక్సీలు సైన్ బోర్డులు, ఎంట్రీ ఎగ్జిట్ బోర్డులు ఏర్పాటు చేయాలని, దేవాదాయ, రెవిన్యూ అధికారుల ఇతర శాఖల సమన్వయం, సహాయ సహకారాలతో ఎక్కడ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకుండా పండగ కార్యక్రమాలు ప్రశాంత వాతావరంలో జరిగేలా చూడాలని సూచించారు. పండుగ రోజున ప్రజలు ఏదైనా అనుకోని సంఘటనల గురించి సమాచారం తెలిపేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. దొంగతనలు జరగకుండా పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా, బందోబస్త్ విధుల పట్ల అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో పొదిలి, త్రిపురాంతకం, భైరవకోన, మడనూరు మొదలైన ప్రాంతలోన్ని ప్రముఖ దేవాలయాలు వద్ద శివరాత్రి ఉత్సవాలు రథోత్సవాలు జరుగుతున్నాయని, పండుగ ఉత్సవాలు, ఊరేగింపులు ప్రశాంతంగా నిర్వహించేందుకు ఎక్కువ సిబ్బందితో పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకున్నామని, దోర్నాల – శ్రీశైలం ఘాట్ రోడ్డు లో ట్రాఫిక్ క్రమబద్దీకరణపై ప్రత్యేక దృష్టి పెట్టామని, పూర్తి స్థాయి బందోబస్తుతో అప్రమత్తంగా ఉంటూ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. పోలీసుశాఖకు సందర్శకులు సహకరించాలని, అనుమానాస్పద వ్యక్తుల కదలికలు ఏమైనా ఉంటే స్థానిక పోలీసు వారికి గాని లేదా 112, 100 నంబర్లకు గాని తెలియపరచాలని జిల్లా ఎస్పీ ప్రజలను కోరారు.

# బాస్కెట్బాల్ టోర్నమెంట్లో ధర్మవరం బాల బాలికల జట్లు విజేతలు



ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 25:

ఉమ్మడి జిల్లా స్థాయిలో ఈ నెల 22 ,23 తేదీల్లో అనంతపురం నగరంలోని ఇండోర్ స్టేడియం నందు జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి ఆర్ డి టి బాస్కెట్బాల్ టోర్నమెంట్ పోటీల్లో ధర్మవరం బాలికల బాలుర జట్లు విజేతలుగా నిలిచారని ఉమ్మడి జిల్లా బాస్కెట్బాల్ అసోసియేషన్ అసోసియేట్ సెక్రటరీ శెట్టిపి జయ చంద్రారెడ్డి తెలియజేశారు. అండర్ 15 విభాగంలో జరిగిన బాలికల ఫైనల్స్ పోటీల్లో బుక్కరాయసముద్రం జట్లతో పోటీ పడగా ధర్మవరం బాలికల జట్టు విజేతగా నిలిచింది. అలాగే బాలుర ఫైనల్ పోటీ నందు ధర్మవరం బుక్కరాయసముద్రంతో పోటీ పడగా ఈ పోటీల్లో ధర్మవరం విజేతగా నిలవడం ధర్మవరం బాస్కెట్బాల్ క్రీడా రంగానికి గర్వకారణమని ఉమ్మడి జిల్లా బాస్కెట్బాల్ అసోసియేషన్ అసోసియేట్ సెక్రటరీ శెట్టిపి జయ చంద్రా రెడ్డి తెలిపారు. విజేతలగా నిలిచిన బాలుర, బాలికల జట్లను సోమవారం సాయంత్రం ధర్మవరం పట్టణంలోని స్థానిక బాస్కెట్బాల్ క్రీడా మైదానం నందు ఉమ్మడి జిల్లా బాస్కెట్బాల్ అసోసియేషన్ అసోసియేట్ సెక్రటరీ శెట్టిపి జయచంద్రారెడ్డి తో పాటు ధర్మాంబా బాస్కెట్బాల్ అసోసియేషన్ అధ్యక్షులు మేడాపురం రామి రెడ్డి, కార్యదర్శి వాయల్పాడు హిదయ తుల్లా, కోచ్ సంజయ్, వ్యాయామ ఉపాధ్యాయులు వి.నాగేంద్ర, ఎ.రమేష్ బాబు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

# విద్యార్థులు పరీక్షల్లో మానసిక ఒత్తిడికి గురికావద్దు

కనిగిరి స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 25.



విద్యార్థులు పరీక్షల్లో మానసిక ఒత్తిడికి గురికావద్దని,దేశ ప్రగ తికి మీరే మూల స్తంభాలని గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ సర్టిఫైడ్ మాస్టర్ రిసోర్స్ పర్సన్ రమేష్ బాబు తెలిపారు. బంగారు బాల్యం కార్యక్రమంలో భాగంగా సి ఎస్ పురం మండలం అంబవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు పరీక్షల సమయంలో ఒత్తిడిని ఎలా జయించాలి, పది విద్యార్థులకు పరీక్షల్లో విజయం సాధించడంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనమంతరావు అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు వెళ్తే ప్రగతి సాధిస్తారన్నారు. విద్యపైనే దృష్టి కేంద్రీకరించాలన్నారు. త్వరలోనే వార్షిక పరీక్షలు ఉన్న నేపథ్యంలో మానసిక ఒత్తిడికి లోను కావద్దని తెలిపారు. సకాలంలో నిద్రపోవాలని, వ్యాయామం చేయడం ద్వారా మానసిక ప్రశాంతత వస్తుందన్నారు. పరీక్షల కాలం మొదలైనప్పటి నుంచి ప్రణాళికబద్ధంగా చదువుకోవాలన్నారు. పరీక్షల సమయంలో ఒత్తిడి జయించాలంటే యోగా, ధ్యానం తోపాటు పౌష్టికాహారం తీసుకోవా లని సూచించారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదివితే మంచి స్థాయికి చేరుకుంటారని తెలిపారు.కార్యక్రమం లో పూర్వ విద్యార్థుల సంఘం సెక్రెటరీ జి వి కృష్ణంరాజు, హనుమంత రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు, ఆస్తులను కాపాడవలసిన బాధ్యత అధికారులది



సి.సి.ఎల్.ఏ. జయలక్ష్మి

ఒంగోలు, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 25:

ప్రభుత్వ భూములు, ఆస్తులను సంరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులపై ఉందని సి.సి.ఎల్.ఏ. జయలక్ష్మి తెలిపారు. రాజధాని అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆమె మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా నుంచి కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియాతో పాటు జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ హాజరయ్యారు. ప్రభుత్వ భూములన్నిటినీ పూర్తిస్థాయిలో గుర్తించడానికి రీసర్వే చేయాలని జయలక్ష్మి ఆదేశించారు. రీ సర్వే చేస్తున్న సిబ్బంది సకాలంలో హాజరయ్యేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రెవెన్యూ సదస్సుల్లో నమోదైన దరఖాస్తులను ఈ నెలాఖరులోగా పరిష్కరించాలన్నారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంపై నమోదయ్యే అర్జీలను పునఃపరిశీలన చేయాలన్నారు. భూముల రీ సర్వే, తదితర రెవెన్యూ అంశాలపై కలెక్టర్లతో ఆమె చర్చించారు. నిరభ్యంతర ప్రభుత్వ భూములలో నివాసాలు ఏర్పాటు చేసుకున్న వారికి జీవో నెంబరు 30 లోని నిబంధనలకు లోబడి క్రమబద్ధీకరించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి బి. చిన ఓబులేసు, సర్వే శాఖ సహాయ సంచాలకులు గౌస్ బాషా, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రదోషకాల పూజ నందీశ్వరుడికి

కానిపాకం ఫిబ్రవరి 25 స్వర్ణ సాగరం



ప్రదోషకాల పూజ నందీశ్వరుడికి. కానిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం అనుబంధ దేవాలయమున శ్రీ మణికంఠేశ్వర స్వామి వారి ఆలయం నందు మంగ ళవారం సాయంత్రం ప్రదోష కాల పూజ నందీశ్వరుడికి శివునికి ఏకకాలంలో ప్రత్యేక అభిషేక అర్చనాదులను అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, వేద పండితులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రకాశం

ఒంగోలు గుంటూరు శ్రీసత్యసాయి

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9966555303

# మహా శివరాత్రి సందర్భంగా నీలకంఠాపురం దేవాలయల ప్రాంగణంలో గిరిజా కళ్యాణం

నీలకంఠాపురం దేవాలయ కమిటీ

మడకశిర స్వర్ణ సాగరం ఫిబ్రవరి 25

మహా శివరాత్రి సందర్భంగా సాధారణంగా ఉపవాసం ఉండి జాగరణము చేస్తాము. ఉపవాసం అంటే ఆహారం తీసుకోకుండా ఉండడం లేదా తక్కువ ఆహారం తీసుకోవడం కాదు ఉప అంటే దగ్గరగా, ఆవాసం అంటే ఉండటం అని అర్థం. జాగరణ అంటే ఊరికే మేల్కొని ఉండటం కాదు. అజ్ఞానం అనే అంధకారం నుంచి మేల్కొని జ్ఞానం భగవంతుని వైపు ప్రయాణం చేయడం అని అర్థం. అంటే శివరాత్రి రోజు భక్తులు ఆహారం తీసుకోకుండా ఉండటం లేదా చాలా తక్కువ ఆహారం తీసుకుని ఆరోజు భగవంతునికి దగ్గర ఉన్నట్లయితే మనకు ఆ పరమశివుని కృప కలుగుతుందని పురాణాలు చెబుతున్నాయి. కాబట్టి భక్తులు భగవంతునికి దగ్గరగా ఉండేటందుకు వీలుగా నీలకంఠాపురం దేవాలయాల ప్రాంగణంలో మహాశివరాత్రి రోజు రాత్రి 9 గంటల నుండి 12 గంటల వరకు గిరిజా కళ్యాణం జరపడానికి పెద్దలు నిశ్చయించారు. ఈ అవకాశాన్ని భక్తులందరూ ఉపయోగించుకుని భగవంతునికి సన్నిహితంగా మెలుగుతూ పరమ శివుని కృపకు పాత్రులు కావలసిందిగా కోరుకుంటున్నాం.

# డీలర్ల సమస్యలపై సమావేశంలో చర్చ



అమరాపురం స్వర్ణ సాగరం ఫిబ్రవరి 25

మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం నందు మంగళవారం సి ఎస్ డి టి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో మండల డీలర్ల సమావేశం జరిగింది.ఈ కార్యక్రమం నందు మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, మరియు డీలర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎస్డిటి మాట్లాడుతూ ప్రస్తుతం మండల వ్యాప్తంగా 5వేల మంది దాకా రేషన్ తీసుకొనే లబ్ధిదారులు ఈకేవైసీని చేసుకోలేదని మూడు రోజుల్లోపు డీలర్లు పూర్తి చేయాలని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రతి డీలర్ స్టాక్ పాయింట్ గోడౌన్ వద్దకు వెళ్లి తమకు నిత్యవసర సరుకులను తీసుకొని రావాలని తెలిపారు. స్టాక్ తక్కువ వచ్చిందని ప్రజలకు ఎట్టి పరిస్థితిలోనూ ఇబ్బంది కలిగించకూడదని ఆయన పిలుపునిచ్చారు. డీలర్లు మాట్లాడుతూ తమకు ప్రతినెల బియ్యంతో పాటు చక్కెర బేళ్లు అందించే విధంగా చొరవ తీసుకోవాలని ముఖ్యంగా తమకు గ్రామాల వారీగా లారీల ద్వారా రేషన్ను నింపేందుకు కృషి చేయాలని వారు పేర్కొన్నారు. ప్రతి పంచాయతీలోనూ ఆయా పంచాయతీల డీలర్లకు సంబంధించిన సరుకులను అన్లోడ్ చేసే విధంగా చొరవ తీసుకోవాలని వారు కోరారు. డీలర్ల ఆధ్వర్యంలో డీలర్ల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుని వచ్చారు.

# చదువుకు పేదరికం అడ్డు కాదు



కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 25:

చదువుకు పేదరికం అడ్డు కాదని, ప్రభుత్వాలు అందిస్తున్న ప్రోత్సాహకాలను అందిపుచ్చుకొని విద్యార్థులు విద్యాపరంగా అభివృద్ధి సాధించాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. మంగళవారం కనిగిరి పట్టణంలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో జరిగిన వార్షికోత్సవ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అంకితభావం గల ఉపాధ్యాయులు బాలికొన్నత పాఠశాలలో ఉన్నారని, వారి కృషి ఫలితంగానే పాఠశాల రాష్ట్రంలోనే ప్రముఖ పాఠశాలగా గుర్తింపు తెచ్చుకుందన్నారు. బాలికలు క్రమశిక్షణతో మెలుగుతూ కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మిస్ట్రస్ కె విజయలక్ష్మి ఎం ఎస్ ఆర్ కాలేజీ ప్రిన్సిపల్ కె వెంకటరెడ్డి, విద్యా కమిటీ సభ్యులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కరెంటు షాక్ తో మహిళ మృతి

బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఫిబ్రవరి 25



బంగారుపాళ్యం మండల పరిధిలోని ఎన్ కోటూరు గ్రామానికి సదాశివయ్య భార్య చిట్టెమ్మ 55 సం రాలు ఈమె ఈ దినం అనగా 25.02.2025 వ తేదీ అదే గ్రామానికి చెందిన సురేంద్రబాబు వ్యవసాయ పొలంలో వరి పైరుకు కలుపుతీస్తూ ఉండగా,పొలం పక్కన ఉన్న ఎలక్ట్రికల్ ట్రాన్స్ఫార్మర్ కు అల్లుకొని ఉన్న పచ్చుటి తీగలు ఇనుప ఫెన్సింగ్ పై వుండగా వాటిని సదరు ఫెన్సింగ్ కమ్మి చిట్టెమ్మ చేతికి తగిలి కుడిచే కాలిపోయి ఆమె చనిపోవడం జరిగింది. తన భర్త సదాశివయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు బంగారుపాళ్యం పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ మురళి బాబు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు

# భూముల రీ సర్వేను పరిశీలించిన కలెక్టర్ తమీమ్ అన్సారియా



**ఒంగోలు, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 25:**

పి – 4 సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. మంగళవారం ఆమె నాగులుప్పలపాడు మండలంలోని పోతవరం గ్రామంలో పర్యటించారు. ఆ గ్రామంలో పి – 4 సర్వే తో పాటు భూముల రీసర్వే జరుగుతున్న తీరును పరిశీలించారు. పీ – 4 సర్వేలో భాగంగా స్థానికులతో మాట్లాడి వారి కుటుంబ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశారు. సంక్షేమ పెన్షన్లను సచివాలయ సిబ్బంది అందిస్తున్న తీరును స్థానికుల ద్వారా కలెక్టర్ తెలుసుకున్నారు. పెన్షన్లు పంపిణీ చేసే సిబ్బంది ఏమైనా లంచం అడుగుతున్నారా? అని స్థానికులను కలెక్టర్ ప్రశ్నించారు. సకాలంలో పెన్షన్ అందుతోందని, సిబ్బంది తమతో సత్ప్రవర్తన కలిగి ఉంటున్నారని, తాము ఎవరికీ ఎలాంటి లంచం ఇవ్వడం లేదని గ్రామస్తులు ఈ సందర్భంగా కలెక్టరుకు తెలిపారు. అనంతరం గ్రామంలో రీసర్వే చేస్తున్న భూములను కలెక్టర్ పరిశీలించారు. రీ సర్వేలో నిర్లక్ష్యం వహించరాదని, మ్యుటేషన్ ప్రక్రియలో నిబంధనలు కచ్చితంగా పాటించాలని, ముందస్తుగా నోటీసులు జారీ చేసి రైతుల సమక్షంలోనే సర్వే చేయాలని ఆమె పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట సర్వే శాఖ సహాయ సంచాలకులు గౌస్ బాషా, ఎం.పి.డి.ఓ. మహాలక్ష్మి, తహశీల్దార్ ప్రవీణ్, ఇతర అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

# మెడికల్ క్యాంపులో పాల్గొనడం వైద్య సేవతో సమానం



**ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి**

**ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 25:**

మెడికల్ క్యాంపులో పాల్గొనడం వైద్య సేవతో సమానమని ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా "కె.హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.బి.గోపాల్ నాయక్ అధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మొహర్బాబా సెంటర్ యందు మోహర్ బాబా జయంతి సందర్భంగా నిర్వహించిన మెగా వైద్య శిబిరం (మల్లికా హాస్పిటల్, డా.ఎం. షాహిద్ బృందమ్, ధర్మవరం) కు కె.హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ధర్మవరం, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బి గోపాల్ నాయక్ మెగా ఉచిత మెడికల్ క్యాంప్ లో పాల్గోనడం జరిగింది అని తెలిపారు. ఇందు లో రహదార మానసిక బాధితుల పునరావాస కార్యక్రమలు చెప ట్టటానికి సంబందించి "మనోబంధు" యన్ జి వో సంస్థ కరపత్రాలు యన్ ఎస్ ఎస్ వాలంటీర్లుతో విడుదల చేయడం జరిగిందన్నారు. సోమలరాజు ఫౌండేషన్ అనుబంధ సంస్థలు వ్యవస్థాపకులు రామకృష్ణ రాజు, రెడ్ క్రాస్ నిర్వాహకులు కేతా లోకేష్, పోలా ప్రభాకర్, బోనాల శివయ్య, సత్య నిర్ధారన్. సి.కృష్ణమూర్తిగారు, డి.గోవింద రాజులు యువర్స్ ఫౌండేషన్, పలు స్వచ్ఛంద సంస్థలు పాల్గొని జయప్రదం చేసారని వారు తెలిపారు.

# ఎంబీబీఎస్ విద్యార్థినీకి ఆర్థిక సహాయం



**తొగట వీర క్షత్రియ కళ్యాణ మండపం అభివృద్ధి సంఘం కమిటీ**

**ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 25:**

ధర్మవరం పట్టణములోని తొగటవీర క్షత్రియ కు చెందిన వేల్పుల నీలకంఠుడు కుమార్తె వేల్పుల జాహ్నవి ఎంబీబీఎస్ కర్నూలులో చదువును కొనసాగిస్తోంది. చదువుకు అవసరమైన ఆర్థిక సహాయం కొరకు శ్రీ చౌడేశ్వరి దేవి తొగటవీర క్షత్రియ కళ్యాణ మండపం అభివృద్ధి సంఘం తరఫున విద్యార్థి జాహ్నవి కు 80 వేల రూపాయల నగదును ఆర్థిక సహాయం కింద అందజేయడం జరిగిందని ఉపాధ్యక్షుడు బండారు ఆదినారాయణ, కార్యదర్శి పూజారి నారాయణ, అధ్యక్షులు మేకల అశ్వత్ నారాయణ, కోశాధికారి మధ్యన లక్ష్మీ నరసింహులు, ఉపాధ్యక్షులు బండారు ఆదినారాయణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువును మరింత ప్రోత్సహించేందుకే ఈ నగదును సహాయం చేయడం జరిగిందని, చదువుకు పేదరికం అడ్డుకాకూడదన్న ఉద్దేశంతోనే తాము ఈ సేవను చేయడం జరిగిందని తెలిపారు. ముమ్ముందు తొగటవీర క్షత్రియ కులస్తులకు మరింత సేవా కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. అనంతరం జాహ్నవి తండ్రి వారి కుటుంబ సభ్యులు సంఘమునకు కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు బంధనాథం ప్రకాష్, రత్నం లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు స్థలాలు ఇవ్వాలి

**సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్**

**ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 25:**

ధర్మవరం పట్టణం లో మారుతీ నగర్, రాజేంద్ర నగర్, లో గల పేదలకు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇవ్వాలని ఇంటి ఇంటి కి వెళ్లి ఇల్లు లేని పేద వారిని గుర్తించి వారితో దరఖాస్తులను రాయడం జరిగింది అని సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం హయాంలో పేదలకు గ్రామాల్లో ఇచ్చిన ఒకటిన్నర సెంట్లు, గాను మూడు సెంట్లుగా, పట్టణాల్లో 1 సెంటు, గాను రెండు సెంట్లుగా చొప్పున ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలన్నారు. అలాగే పేద ప్రజల కి ప్రభుత్వమే పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలి. అలాగే 10 సంవత్సరాలు నివాసముంటున్న ఇండ్లకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగా



పేద ప్రజలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని దరఖాస్తులు పూర్తి చేసి మార్చి 3, తేదీన పుట్టపర్తి కలెక్టర్ ఆఫీస్ దగ్గర ఇల్లు లేని నిరుపేదలు నివేశ స్థలాల కోసం దరఖాస్తులు తీసుకొని జిల్లాకలెక్టర్ ఆఫీస్ కి రావాలని పిలుపునిచ్చారు. ఈ ప్రభుత్వాలు ఎన్ని మారిన కూడా పేదవారి జీవితాలు మాత్రం మారడం లేదు. ఇంకా ఎంతో మంది నిరుపేదలు ఇల్లు లేక ఇబ్బంది పడుతున్నారు. అర్హత కలిగిన ప్రతి ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే వరకు పేదల పక్షాన భారత కమ్యూనిస్ట్ పార్టీ పోరాడుతూనే ఉంటుంది. పేదల కు ఎప్పుడు అండగా ఉంటుంది అని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐసహాయ కార్యదర్శి ఎర్రంశెట్టి రమణ, చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు, గుర్రం వెంకటస్వామి, మహిళా సమాఖ్య నాయకురాలు లలి తమ్మ, లింగమ్మ, ఈరమ్మ, పట్టణ నాయకులు జింక కేశవ దితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన రోటరీ డే




**రోటరీ క్లబ్ అధ్యక్షులు జయసింహ, ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు నాగరత్నమ్మ**

**ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 25:**

పట్టణంలోని సాంస్కృతిక మండలి లో రోటరీ క్లబ్, ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో రోటరీ డేను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రస్తుత రోటరీ క్లబ్, ఇన్నర్ వీల్ క్లబ్ కమిటీతోపాటు మాజీ క్లబ్ మెంబర్స్ అందరూ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని రోటరీ డే యొక్క విశిష్టతను, ప్రాధాన్యతను తెలియజేశారు. అనంతరం రోటరీ క్లబ్ అధ్యక్షులు జయసింహ, ఇన్నర్ బిల్ క్లబ్బు అధ్యక్షురాలు నాగరత్నమ్మ, సాంస్కృతిక మండలి వ్యవస్థాపకులు సత్రశాల ప్రసన్నకుమార్ మాట్లాడుతూ రోటరీ డేను జరుపుకోవడం మనందరికీ సంతోషదాయకమని తెలిపారు. అనంతరం రోటరీ డే యొక్క ప్రాధాన్యతను వారు తెలియజేస్తూ, రోటరీ క్లబ్, ఇన్నర్ వీల్ క్లబ్ ద్వారా పేద ప్రజలకు, సమాజానికి మరిన్ని సేవలను అందించాలని తెలిపారు. పేద ప్రజల అభివృద్ధితోనే నేడు ఈ క్లబ్బులు నడుస్తున్నాయని తెలిపారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్నారుల నాట్య ప్రదర్శన, పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. తొలుత రోటరీ డే సందర్భంగా కేకును కట్ చేసి అందరూ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ కార్యదర్శి నాగభూషణం, కోశాధికారి సుదర్శన్ గుప్తా, సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ నరసింహులు, సోలిగాల వెంకటేశులు, కొండయ్య, ఇన్నర్ ఫీల్ క్లబ్బు మాజీ అధ్యక్షులు సంకారపు జయశ్రీ తో పాటు 50 మంది రోటరీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కనిగిరి నియోజకవర్గం ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు

**వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్**

**కనిగిరి స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 25:**



మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని కనిగిరి నియోజకవర్గం ప్రజలకు వైసీపీ నాయకులకు కార్యకర్తలకు ముందుగా కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మంగళవారం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆ పార్వతీ పరమేశ్వరుల దీవెనలతో అందరూ సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ తెలిపారు.

# ఉచిత వైద్య శిబిరాలను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలి






**మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్**

**కనిగిరి స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 25:**

ఉచిత వైద్య శిబిరాలను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. మంగళవారం కనిగిరి మున్సిపల్ కార్యాలయం ఆవరణలో గుంటూరుకు చెందిన పవర్ 9 హెర్బల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల కోసం ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని అడిగిన వెంటనే పవర్ నైట్ హెర్బల్ వైద్యులు డాక్టర్ ముందుకు వచ్చి ఉచితంగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. నిత్యం పారిశుద్ధ్య విధుల్లో ఉండే కార్మికులు అనారోగ్యానికి గురికాకూడదనే ఉద్దేశంతో, వారి ఆరోగ్య పరిరక్షణ కోసం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయించామన్నారు. ఉచిత వైద్య శిబిరాలను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డానియల్ జోసఫ్, సానిటరీ ఇన్స్పెక్టర్ షేక్ నాయబ్ రసూల్, మెప్మా రఘు.విజేత కాలేజీ కరస్పాండెంట్ అరుణోదర్, బొట్టు శ్రీనివాసులు, మదర్ సేవా సమితి అధ్యక్షులు ఎస్ ఎన్ రసూల్, పులి శ్రీనివాసులు, జి ఎస్ ఆర్ సుభాని, డాక్టర్ కాసిం తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండగగా ఎడ్ల బల ప్రదర్శన



**కోవూరు, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 25**

: ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొడవలూరు మండలంలోని గండవరంలో వెలసిఉన్న గంగా పార్వతీసమేత ఉదయకళేశ్వరస్వామి శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రాష్ట్రస్థాయి ఎద్దులబలప్రదర్శన జరిగింది. నారాయణ విద్యాసంస్థల చైర్మన్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, రాష్ట్ర పౌరసరఫరాలశాఖడైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డిలు పోటీలను ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా బలిష్టమైన ఎద్దుల జతలు పాల్గొన్న ఈ పోటీల్లో కడప జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన డి.గురవారెడ్డి, అనంతపురం జిల్లా తాడిపత్రికి చెందిన కే రమేష్ యాదవ్ సంయుక్త ఎడ్ల జంట విజేతగా నిలిచి రూ. 1 లక్ష కైవసం చేసుకున్నారు. కడపజిల్లా మైదుకూరుకు చెందిన కుర్ర వెంకటేష్ యాదవ్ ఎడ్ల జంట రెండో బహుమతి రూ. 75 వేలు, పట్నాడు జిల్లా కు చెందిన సాయి గణేశ్ శర్మ, కటకం లక్ష్మణ్ కు చెందిన సంయుక్త ఎడ్లజంట మూడో బహుమతి రూ.50వేలు, కడపజిల్లా ప్రొద్దుటూరుకు చెందిన ఎం సుబ్బారెడ్డికి చెందిన ఎడ్లు జంట నాల్గొబహుమతి రూ. 30 వేలు, బాపట్లకు చెందిన వీరాస్వామి ఎడ్లజంట ఐదో బహుమతి రూ.20 వేలు కైవసం చేసుకున్నాయి. విజేతలకు బహుమతులు అందించారు. బ్రహ్మోత్సవ కమిటీ చైర్మన్ ఆలం మాలకొండయ్యపోటీలను పర్యవేక్షించారు. సీఐ సురేంద్రబాబు, ఎస్సై చిన్నపరెడ్డి కోటిరెడ్డిలు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టంగా బందోబస్తు నిర్వహించారు. ఎద్లను, పోటీలను చూసేందుకు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.




# ఈ లక్షణాలు... కిడ్నీల్లో రాళ్లు ఉన్నట్లే!

భారతదేశంలో కిడ్నీలో రాళ్ల సమస్య పెరుగుతోంది.. పెద్ద సంఖ్యలో ప్రజలు దీనికి బలైపోతున్నారు. మూత్రపిండాలు మన శరీరంలో చాలా ముఖ్యమైన అవయవం.. దాని ప్రధాన విధి రక్తాన్ని ఫిల్టర్ చేయడం.. ఈ ప్రక్రియ జరిగినప్పుడు కాల్షియం, సోడియం, అనేక రకాల ఖనిజాల కణాలు మూత్ర నాళం ద్వారా మూత్రాశయానికి చేరుతాయి. భారతదేశంలో కిడ్నీలో రాళ్ల సమస్య పెరుగుతోంది.. పెద్ద సంఖ్యలో ప్రజలు దీనికి బలైపోతున్నారు. మూత్రపిండాలు మన శరీరంలో చాలా ముఖ్యమైన అవయవం.. దాని ప్రధాన విధి రక్తాన్ని ఫిల్టర్ చేయడం.. ఈ ప్రక్రియ జరిగినప్పుడు కాల్షియం, సోడియం, అనేక రకాల ఖనిజాల కణాలు మూత్ర నాళం ద్వారా మూత్రాశయానికి చేరుతాయి. ఈ వస్తువుల పరిమాణం పెరగడం ప్రారంభమైన తరువాత అవి ఘనీభవించి రాయి ఆకారాన్ని తీసుకోవడం ప్రారంభిస్తాయి.. దీనిని రాళ్లుగా పిలుస్తారు. కిడ్నీలో రాళ్ల సమస్య ఉన్నవారు తమ ఆహారం విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి.. లేకుంటే కిడ్నీల్లో రాళ్ల ప్రమాదం మరింత పెరిగి.. అత్యవసర పరిస్థితికి దారితీసే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

మూత్రపిండాల్లో రాళ్లతో బాధపడేవారు.. మూత్ర విసర్జన చేసేటప్పుడు నొప్పి, తరచుగా టాయిలెట్‌కు వెళ్లడం, కడుపు నొప్పి, ఆకలి లేకపోవడం, నడుము ప్రాంతంలో నొప్పి.. వికారం గురించి ఫిర్యాదు చేస్తారు.. అటువంటి పరిస్థితిలో అలాంటి వారు.. కొన్ని ఆహారాలకు దూరంగా ఉండటం ముఖ్యం.. డైటీషియన్‌ల ప్రకారం.. కిడ్నీల్లో రాళ్లు ఉన్న వారు కొన్ని ఆహారాలకు దూరంగా ఉండాలి.. లేకపోతే.. ఈ సమస్య మరింత పెరుగుతుంది.. మూత్రపిండాల్లో రాళ్ల సమస్యతో బాధపడే వారు ఎలాంటి ఆహారాలను తినకూడదో ఇప్పుడు తెలుసుకోండి. విటమిన్ సి ఆధారిత ఆహారాలు: రాళ్ల సమస్య ఉన్నట్లయితే, విటమిన్ సి పుష్కలంగా ఉండే ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలి. దీని కారణంగా మరిన్ని రాళ్ళు ఏర్పడటం ప్రారంభిస్తాయి. నిమ్మ, పాలకూర, నారింజ, ఆవాలు, కివి, జామ వంటి వాటిని తినడం మానేయడం మంచిది.

ఉప్పు: మూత్రపిండాల్లో రాళ్లు ఉన్నవారు ఉప్పు, అత్యధిక ఉప్పు కలిగిన ఆహార పదార్థాలను తీసుకోవడం తగ్గించాలి. ఎందుకంటే వాటిలో అధిక మొత్తంలో సోడియం ఉంటుంది.. ఇది మూత్రపిండాల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది.



# టీలో దాల్చిన చెక్క కలిపి తాగడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు




మీరు రోజూ టీ తాగే అలవాటు ఉన్నవారైతే ఇది మీకు ఉపయోగకరంగా ఉంటుంది. బాడీలో షుగర్ లెవెల్స్ నియంత్రించడం ముఖ్యమైనది. ముఖ్యంగా డయాబెటిస్ ఉన్నవారికి లేదా వచ్చే అవకాశం ఉన్నవారికి.. టీ తాగడం ఆపేయడానికి కష్టమైతే దానిలో చిన్న మార్పు చేసి రక్తంలో షుగర్ స్థాయిని నియంత్రించవచ్చు. రోజూ టీతో పాటు చిటికెడు దాల్చిన చెక్క వేసినా ప్రయోజనాలుంటాయి అంటున్నారు నిపుణులు. దాల్చిన చెక్కలో బయోఆక్టివ్ సమ్మేళనాలు ఉంటాయి. అందులో ముఖ్యంగా సినామాల్డిహైడ్ అనే పదార్థం ఇన్సులిన్ పనితీరును మెరుగుపరిచే లక్షణాలను కలిగి ఉంటుంది. పరిశోధనల ప్రకారం దాల్చిన చెక్క ఇన్సులిన్ లాగా పనిచేసి గ్లూకోజ్‌ను కణాల్లోకి త్వరగా తీసుకువెళ్లేందుకు సహాయపడుతుంది. ఇన్సులిన్ ప్రతిస్పందనను మెరుగుపరిచేలా దాల్చిన చెక్క పనిచేస్తుంది. దీని వల్ల అధిక ఇన్సులిన్ అవసరం తగ్గుతుంది. ఇది ప్రత్యేకంగా ఇన్సులిన్ రెసిస్టెన్స్ ఉన్నవారికి లేదా టైప్-2 డయాబెటిస్ ఉన్నవారికి సహాయపడుతుంది. టీ ముఖ్యంగా గ్రీన్ టీ లేదా బ్లాక్ టీ అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటుంది. ఇందులో యాంటీఆక్సిడెంట్లు, పాలీఫెనాల్స్ ఉంటాయి. ఇవి మెటబాలిజం మెరుగుపరచడంతో పాటు శరీరంలో వాపు తగ్గించడంలో సహాయపడతాయి. టీలో దాల్చిన చెక్క వేస్తే రుచితో పాటు ఆరోగ్య ప్రయోజనాలు పెరుగుతాయి. వీటి కలయిక ఇన్సులిన్ ప్రభావాన్ని మెరుగుపరిచేలా పని చేస్తుంది. షుగర్ శరీరంలో త్వరగా ప్రవేశించకుండా నియంత్రించడం వల్ల భోజనం తర్వాత రక్తంలో షుగర్ స్థాయిలు స్థిరంగా ఉండేందుకు సహాయపడుతుంది. డయాబెటిస్ ఉన్నవారికి భోజనం తర్వాత వచ్చే షుగర్ పెరుగుదలను నియంత్రించడం చాలా అవసరం. టీకి దాల్చిన చెక్క కలిపితే గ్లూకోజ్ శరీరంలో మెల్లగా ప్రవేశించేలా చేస్తుంది. దాంతో రక్తంలో షుగర్ స్థాయి అకస్మాత్తుగా పెరగకుండా నియంత్రించవచ్చు. దీని వల్ల డయాబెటిస్ మందుల స్థానంలో దాల్చిన చెక్క పూర్తిగా ఉపయోగించలేనప్పటికీ దీన్ని ఆరోగ్యకరమైన ఆహారం, వ్యాయామం భాగంగా చేర్చుకోవచ్చు. కొన్ని అధ్యయనాలు చూపించిన ప్రకారం దీర్ఘకాలం దాల్చిన చెక్క తీసుకుంటే ఉపవాస సమయంలో బ్లడ్ షుగర్ స్థాయిలు కొంతమేరకు తగ్గవచ్చని భావిస్తున్నారు. టీలో దాల్చిన చెక్క కలపడం చాలా సులభం. మీరు చేసిన టీలో చిటికెడు దాల్చిన చెక్క పొడి వేసి బాగా కలిపితే సరిపోతుంది. రుచిని మరింత పెంచాలనుకుంటే టీ తయారయ్యేటప్పుడు దాల్చిన చెక్క కడ్డీని నేరుగా ఉంచి మరిగించవచ్చు. తీపి రుచిని పెంచాలని అనుకుంటే దాల్చిన చెక్కను అల్లం, లవంగం లాంటి సహజమైన పదార్థాలతో కలిపి ఉపయోగించవచ్చు. ఈ విధంగా రుచితో పాటు ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు.

# సొరకాయతో పొరపాటున కూడా ఈ ఆహారాలను కలిపి తినకండి!




సొరకాయ మన ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనం చేకూర్చే కూరగాయలలో ఒకటి. అయితే కొన్ని ఆహారాలను సొరకాయతో కలిపి తినడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తవచ్చు. మన ఆహారపు అలవాట్లలో కూరగాయలను భాగం చేసుకోవడం చాలా ముఖ్యమైంది. వివిధ రకాల కూరగాయలు శరీరానికి అవసరమైన నారులను, ఖనిజాలను, విటమిన్లను అందిస్తాయి. ఆ కూరగాయలలో సొరకాయ కూడా ఒకటి. ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలిగిస్తుంది. సొరకాయలో నారులు ఎక్కువగా ఉంటాయి. ఈ నారాలు పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా మలబద్ధకం వంటి సమస్యలను నివారించడంలో కూడా సహాయపడతాయి. అంతేకాక సొరకాయ నీటిని అధికంగా కలిగి ఉండటంతో శరీరానికి తక్షణ శక్తి అందిస్తుంది. అంతేకాక ఇది అధిక రక్తపోటు ఉన్నవారికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. సొరకాయతో కాలిఫ్లవర్ కలిపి తినడం మంచిది కాదు. ఈ రెండు కూరగాయలను ఒకే సమయంలో తీసుకుంటే జీర్ణక్రియపై ప్రతికూల ప్రభావం చూపిస్తుంది. ఫలితంగా కడుపు ఉబ్బరం, అజీర్ణం వంటి సమస్యలు రావచ్చు. కాబట్టి వీటిని కలిపి తినడం మానేయడం మంచిది. సొరకాయను కాకరకాయతో కలిపి తినడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తవచ్చు. ముఖ్యంగా ఈ రెండు కూరగాయలను కలిపి తింటే ఫుడ్ పాయిజన్ సమస్యలు రావచ్చని నిపుణులు సూచిస్తున్నారు. ఫలితంగా జీర్ణ సమస్యలు, పొట్ట నొప్పి వంటి సమస్యలు ఏర్పడే ప్రమాదం ఉంటుంది. ఆయుర్వేదం ప్రకారం సొరకాయను పాలతో కలిపి తినడం ఆరోగ్యానికి మంచిది కాదని చెబుతున్నారు. పాలు, సొరకాయ కలిపి తింటే శరీరంలో విభిన్న రకాల రసాయన చర్యలు జరిగి ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని చెబుతున్నారు. ముఖ్యంగా జీర్ణ సంబంధిత సమస్యలు రావచ్చు. సొరకాయను నిమ్మరసంతో కలిపి తినడం వల్ల చర్మ సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. ఈ రెండింటిని కలిపి తినడం వల్ల అలెర్జీ, తెల్లటి మచ్చలు, దురద వంటి సమస్యలు ఏర్పడే అవకాశం ఉంది. కాబట్టి సొరకాయతో నిమ్మరసం కలిపి తినడం మానేయడం మంచిది.

# గుమ్మడి గింజలు కమ్మని నిద్ర



ఆరోగ్యానికి మేలు చేసే ఆహారాల్లో గుమ్మడి గింజలు మొదటి స్థానంలో ఉంటాయి. త్వరగా బరువు తగ్గడానికి, శరీరాన్ని నిర్విషీకరణ చేయడానికి కూడా ప్రత్యేకంగా ఉపయోగపడతాయి. గుమ్మడి గింజలు చాలా పోషకమైనవి. వీటిని తీసుకోవడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. నేటి కాలంలో అధిక మంది ఒబేసిటీతో బాధపడుతున్నారు. త్వరగా బరువు తగ్గడానికి వివిధ రకాల విత్తనాలను తింటుంటారు. వీటిలో చియా గింజలు, అవిసె గింజలు, జనపనార గింజలు, నువ్వులు, పొద్దుతిరుగుడు విత్తనాలు, గుమ్మడికాయ గింజలు ముఖ్యమైనవి. ఈ విత్తనాలు డైటింగ్, శరీరాన్ని నిర్విషీకరణ చేయడానికి కూడా ప్రత్యేకంగా ఉపయోగపడతాయి. వీటన్నింటిలో గుమ్మడి గింజలు చాలా పోషకమైనవి. వీటిని తీసుకోవడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఈ విత్తనాలను రోజుకు ఒక టేబుల్ స్పూన్ తింటే శరీరానికి అవసరమైన పోషకాలు పుష్కలంగా లభిస్తాయి. ఈ విత్తనాలు గుండె ఆరోగ్యం నుంచి మెదడు పనితీరు వరకు ప్రభావవంతంగా పనిచేస్తాయి. గుమ్మడికాయ గింజల్లో మెగ్నీషియం పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. గుండె సక్రమంగా పనిచేయడానికి సహాయపడుతుంది. ఇందులో యాంటీఆక్సిడెంట్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. గుమ్మడి గింజల్లో ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం ఉంటుంది. ఇది సెరోటోనిన్, మెలటోనిన్ అనే శరీరం సహజ నిద్ర హార్మోన్లను ఉత్పత్తి చేయడానికి సహాయపడుతుంది. రోజూ రాత్రి పడుకునే ముందు ఒక టేబుల్ స్పూన్ తినడం వల్ల మంచి నిద్ర వస్తుంది. ఇందులోని మెగ్నీషియం కండరాలు, నరాలను మరింత సడలిస్తుంది. ఈ విత్తనాల్లో జింక్, మెగ్నీషియం, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. జ్ఞాపకశక్తిని పెంచడానికి సహాయపడుతుంది. ముఖ్యంగా జింక్ నరాల సిగ్నలింగ్, మెదడు అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. గుమ్మడికాయ గింజల్లో జింక్, విటమిన్ ఇ పుష్కలంగా ఉంటాయి. జింక్ గాయాలను నయం చేయడానికి, జలుబుతో పోరాడటానికి సహాయపడుతుంది.





## అప్సర రాణి 'బ్లడ్ రోజస్' ఫస్ట్ లుక్ రిలీజ్

రంజిత్ రామ్, అప్సర రాణి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా బ్లడ్ రోజస్. ఎంజిఆర్ దర్శకుడు. టీబీఆర్ సినీ క్రియేషన్స్ లో హరీష్ కె నిర్మాతగా వ్యవహరించారు. మహా శివరాత్రి సందర్భంగా చిత్ర ఫస్ట్ లుక్ ను రిలీజ్ చేశారు. క్రైమ్ థ్రిల్లర్, యాక్షన్ కథతో ఈ సినిమాని తీశారు. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం.. పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. దాదాపు షూటింగ్ హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోనే జరిగింది.

## ఓటీటీలో 'మద్రాస్‌కారణ్' తెలుగు వర్షన్

మెగా డాటర్ నిహారిక కొణిదెల తమిళ సినిమా తెలుగులో ఓటీటీ వేదికగా విడుదల కానుంది. ఈ మేరకు అధికారికంగా ప్రకటన కూడా వచ్చేసింది. సంక్రాంతి కానుకగా జనవరి 10న 'మద్రాస్‌కారణ్' చిత్రం కోలీవుడ్‌లో విడుదలైంది. ఈ మూవీలో షేన్ నిగమ్, కలైయరాసన్ హీరోలుగా నటించారు. థియేటర్లలోకి వచ్చి నెల రోజులు కూడా గడవకముందే తమిళ్ వర్షన్ ఓటీటీలో స్ట్రీమింగ్‌కు వచ్చేసింది. ఇప్పుడు తెలుగు వర్షన్‌ను మేకర్స్ విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. వాలిమోహన్ దాస్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ఎస్ఆర్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై బి.జగదీష్ నిర్మించారు. తమిళ్‌లో ఈ సినిమాకు మిశ్రమ స్పందన లభించింది. విశాల్ మదగజరాజ మూవీ హిట్ టాక్ రావడంతో ఈ సినిమాకు కాస్త క్రేజ్ తగ్గింది. శివరాత్రి పండుగ కానుకగా ఫిబ్రవరి 26న 'ఆహా'లో 'మద్రాస్‌కారణ్' సినిమా స్ట్రీమింగ్ కానుంది. ఈ మూవీ కోసం సుమారు రూ. 5 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కించారు. అయితే, కోటి లోపే వసూళ్లను రాబట్టడంతో నిర్మాతలకు భారీ నష్టాలను తెచ్చిపెట్టింది.

ఏడేళ్ల తర్వాత రొమాంటిక్ పాత్రతో రీఎంట్రీ

సుమారు ఏడేళ్ల తర్వాత 'మద్రాస్‌కారణ్' సినిమాతో తమిళ్‌లో నిహారిక రీఎంట్రీ ఇచ్చింది. 2018లో విజయ్ సేతుపతి నటించిన ఒక సినిమాతో ఆమె కోలీవుడ్‌కు పరిచయం అయింది. అయితే, ఆమెకు పెద్దగా గుర్తింపు దక్కలేదు. ఇప్పుడు మద్రాస్‌కారణ్ మూవీలో మీరా అనే యువతిగా గ్లామర్ రోల్‌లో నిహారిక కనిపించింది. ఒక రొమాంటిక్ సాంగ్‌లో కూడా ఆమె నటించింది. ఈ పాటలో అటు రొమాన్స్, ఇటు డ్యాన్సులో నిహారిక రెచ్చిపోయిందని చెప్పొచ్చు. తెలుగులో సినిమాల్లో నటించింది కానీ ఈ తరహా యాక్టింగ్ మాత్రం ఎప్పుడూ చేయలేదు. ఇందులోని సాంగ్ చూసి మెగా ఫ్యాన్స్ స్టన్ అయిపోయారు. ఎందుకంటే రొమాన్స్ .. ఆ రేంజులో ఉంది మరి! ఈ సినిమాతో హీరోయిన్‌గా హిట్టు కొట్టాలని నిహారిక ప్లాన్ చేసుకుంది. కానీ, ఫలితం మరోలా వచ్చింది.

## తెలుగు తెరపై మరో కొత్త హీరోయిన్



టాలీవుడ్ స్క్రీన్ కు ఓ కొత్త గ్లామర్ యాడ్ కాబోతుంది. అందం, అభినయం కలగలిసిన భైరవి తెలుగు ప్రేక్షకులకు పరిచయం అవుతోంది. 'సర్కార్ నౌకరి' ఫేమ్, ప్రముఖ సింగర్ సునీత తనయుడు ఆకాష్ హీరోగా తథాస్తు క్రియేషన్స్ బ్యానర్‌పై చేస్తున్న ప్రొడక్షన్ నెంబర్ 1 మూవీలో హీరోయిన్‌గా భైరవి నటించింది. ఇది ఆమెకు డెబ్యూ మూవీ. సెంటిమెంట్, ఎమోషనల్ వంటి సీన్లలో భైరవి యాక్టింగ్ నెక్స్ట్ లెవల్ లో ఉండబోతున్నట్టు చిత్ర యూనిట్ చెబుతోంది. సినిమా విడుదల తర్వాత భైరవిని తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోవడం ఖాయమని చెబుతున్నారు.శివ దర్శకత్వంలో, తాటి బాలకృష్ణ నిర్మాణంలో సీనియర్ నటీనటులు రఘుబాబు, పృద్వి, ప్రభావతి తదితరులు నటించారు. ఈ సందర్భంగా నిర్మాత తాటి బాలకృష్ణ మాట్లాడుతూ... "ఈ మూవీ విలేజ్ బ్యాక్ గ్రౌండ్‌లో రూపొందిస్తున్నాం. రొమాంటిక్ లవ్ సస్పెన్స్ కామెడీ చిత్రం. సర్కార్ నౌకరి ఫేమ్ ఆకాష్ హీరోగా నటించే ఈ సినిమా కోసం హీరోయిన్ గా భైరవి తెలుగు తెరకు తొలి పరిచయం చేస్తున్నాం. అచ్చమైన పల్లెటూరి అమ్మాయి పాత్రలో భైరవి సరిగ్గా సరిపోతుంది. హీరోకి మరదలు పాత్ర చేస్తుంది. ఆమె పాత్ర సినిమాలో హైలైట్ గా ఉండబోతోంది. ఈ సినిమా ప్రతి ఒక్కరిని అలరిస్తుందని ఖచ్చితంగా చెప్పగలము. ప్రస్తుతం మా మూవీ పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంటున్నది. త్వరలోనే సినిమా టైటిల్, విడుదల తేదీ ప్రకటిస్తాం." అని అన్నారు.



## గ్రామీణ నేపథ్యంలో 'ప్రేమకు జై'

అనిల్ బురగాని, ఆర్.జ్వలిత జంటగా నటించిన చిత్రం 'ప్రేమకు జై'. మల్లం శ్రీనివాస్ దర్శకత్వంలో అనసూర్య నిర్మించిన ఈ చిత్రం మార్చిలో విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రీ రిలీజ్ వేడుకకు దర్శక%–%నిర్మాత సాయి వెంకట్ అతిథిగా హాజరై, ఈ సినిమా విజయం సాధించాలని ఆకాంక్షించారు. మల్లం శ్రీనివాస్ మాట్లాడుతూ%–%"గ్రామీణ నేపథ్యంలో ఓ వాస్తవ ఘటన ఆధారంగా ఈ సినిమా తీశాం. హీరో అనిల్ బురగాని, హీరోయిన్ జ్వలిత చాలా బాగా చేశారు. ప్రతి ఒక్క ఆర్టిస్టు, టెక్నీషియన్స్ కృషి, సపోర్ట్ వల్లే ఈ సినిమా ఇంత బాగా వచ్చింది. క్వాలిటీ విషయంలో నిర్మాత ఎంతో సహకరించారు. 'ప్రేమకు జై' సినిమాను ఆదరించాలని ప్రేక్షకులను కోరుకుంటున్నాం." అని అన్నారు. కో ప్రొడ్యూసర్: మైలారం రాజు మాట్లాడుతూ.. యూత్ కు నచ్చే సబ్జెక్టును దర్శకుడు చాలా బాగా తెరకేక్కించారు. వచ్చే నెలలో థియేటర్లలో విడుదల కానున్న 'ప్రేమకు జై' సినిమాను చూసి ప్రతి ఒక్కరూ జై కొడతారని ఆశిస్తున్నాము." అని అన్నారు.

హీరోహీరోయిన్లు అనిల్ బురగాని, ఆర్ జ్వలిత మాట్లాడుతూ.. ఇంత మంచి సినిమాలో తమకు అవకాశం ఇచ్చిన దర్శకనిర్మాతలకు కృతజతలు తెలిపారు. సినిమాను ప్రతి ఒక్కరూ ఆదరించాలని ప్రేక్షకులకు విజ్ఞప్తి చేశారు. 'ప్రేమకు జై' ప్రీరిలీజ్ వేడుకలో నటుడు అధిరే అభి, నిర్మాత ఎమ్ ఆర్ చౌదరి వడ్లపట్ల, నిర్మాత చందర్ గౌడ్, దర్శకుడు లారెన్స్ పలువురు సినీ ప్రముఖులు పాల్గొని చిత్ర యూనిట్ కు శుభాకాంక్షలు తెలిపారు. వచ్చే నెలలో సినిమాను విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.